**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం.. మా జన సముద్రం.. ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం.. అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 02 | సంచిక : 354 | ఆదివారం, మార్చి 17, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల : 2




## లిక్కర్ స్కాం కేసు: ఎమ్మెల్సీ కవితకు రిమాండ్.. 7 రోజుల ఈడీ కస్టడీ

ఢిల్లీ: లిక్కర్ కేసులో అరెస్టైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు రిమాండ్ విధించింది రౌస్ అవెన్యూ కోర్టు. అలాగే ఏడు రోజుల ఈడీ కస్టడీకి అనుమతించింది. అరెస్టు అక్రమమని కవిత తరఫు లాయర్ల వాదనను కోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలో రిమాండ్ విధిస్తూ.. ఈ నెల 23న మధ్యాహ్నం 12 గంటలకు కవితను తిరిగి హాజరు పరచాలని ఈడీని ఆదేశించింది. అలాగే రిమాండ్‌లో కుటుంబ సభ్యులు, న్యాయవాదులను కలిసేందుకు కవితకు అవకాశం కల్పిస్తూనే.. ఇంటి భోజనానికి కోర్టు అనుమతించింది. కవిత కస్టడీ రిపోర్టులో.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కవిత కీలకంగా ఉన్నారు. సౌత్ లాబీ పేరుతో లిక్కర్ స్కాంలో కీలకకంగా వ్యవహరించారు. ఆప్ పార్టీకి వంద కోట్లు ఇవ్వడంలో కవిత కీలకపాత్ర ధారి. కవితకు బినామీగా రామచంద్ర పిళ్లై ఉన్నారు. పిళ్లై ద్వారా కవిత మొత్తం వ్యవహారం నడిపించారు. ఎంపీ మాగుంట ద్వారా రూ. 30 కోట్లను కవిత ఢిల్లీకి చేర్చారు. రూ. 30 కోట్లను అభిషేక్ బోయినపల్లి ఢిల్లీకి తీసుకెళ్లాడు అని ఈడీ పేర్కొంది.

## 'అబ్ కీ పార్ చార్ సౌ పార్' అని తెలంగాణ నినదిస్తోంది: ప్రధాని



నాగర్‌కర్నూల్: వచ్చే పార్లమెంట్ ఎన్నికల కోసం ఢిల్లీలో ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించకముందే దేశ ప్రజలు తీర్పు ఇచ్చేశారని, మూడోసారి మోదీయే ప్రధాని అని నిర్ణయించారని ప్రధాని అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ బీజేపీ విజయసంకల్ప సభలో మోదీ ప్రసంగించారు. నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు అని మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. తెలంగాణ ప్రజలు కూడా ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో చార్‌సౌ పార్( నాలుగు వందలు దాటి) అని నినదిస్తున్నారన్నారు. సభలో మోదీ మాట్లాడుతూ ' నిన్న(మార్చ్15) మల్కాజ్‌గిరి రోడ్ షోలో నిన్న జన ప్రవాహాన్ని చూశాను. యువకులు, మహిళలు, వృద్ధులు చాలా మంది రోడ్ల మీద నిల్చొని బీజేపీకి మద్దతు తెలిపారు. మల్కాజ్‌గిరిలో అద్భుతం జరిగింది. అసెంబ్లీ ఎన్నికలపుడు బీఆర్ఎస్ మీద ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో చూశాను. మోదీని మూడోసారి ప్రధాని చేయడానికి ఇప్పుడు అంతే ఉత్సాహంతో వేచి చూస్తున్నారు. గత పదేళ్లలో కేంద్ర పథకాలు తెలంగాణ ప్రజలకు చేరకుండా అవినీతి, అబద్ధాల కాంగ్రెస్, బీఆర్ఎస్ అడ్డుకున్నాయి. ఎన్నికల్లో గతంలో కాంగ్రెస్ అంబేద్కర్‌ను ఓడించింది. గిరిజన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఓడించాలని చూశారు. కాంగ్రెస్ తెలంగాణలో ఎస్సీ వర్గానికి చెందిన ప్రస్తుత డిప్యూటీ సీఎంను కూడా ఇప్పుడు అవమానిస్తోంది. కాంగ్రెస్ నేతలు పైన కూర్చుంటారు. ఎస్సీ వర్గానికి చెందిన డిప్యూటీ సీఎంను కింద కూర్చోబెడతారు. బీఆర్ఎస్ కూడా కాంగ్రెస్ బాటలో వెళ్లే పార్టీనే. తెలంగాణను గేట్ వే ఆఫ్ సౌత్ అని పిలుస్తారు. గత పదేళ్లలో తెలంగాణ అభివృద్ధి మోదీ ప్రభుత్వ ప్రాధాన్యతగా ఉంది. కానీ పదేళ్లలో తెలంగాణ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య నలిగిపోయింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి తెలంగాణ ప్రజల కలలను చిన్నాభిన్నం చేశారు. ఇక్కడి నుంచి బీజేపీ ఎంపీలు గెలిస్తే రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఆటలు సాగవు.

ఇందుకే ఇక్కడ బీజేపీ ఎంపీలు గెలవాల్సి ఉంది. తెలంగాణ నుంచి ఎక్కువ మంది ఎంపీలుంటే నేను మీకు చాలా సేవ చేయడానికి వీలవుతుంది. ఎక్కువ మంది ఎంపీలు గెలిస్తే మీ ఆకాంక్ష ఢిల్లీలో నాకు తెలుస్తుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ఓట్లు రెండింతలు చేశారు. ఈసారి బీజేపీకి రెండంకెల ఎంపీ సీట్లివ్వండి. నా ప్రసంగాలు ఎక్స్(ట్విటర్)లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సాయంతో తెలుగులో వినండి. కేసీఆర్ రాజ్యాంగాన్ని మార్చాలంటున్నాడు. అంబేద్కర్‌ను అవమానిస్తున్నాడు. దళితబంధుతో కేసీఆర్ దళితులను మోసం చేశాడు. బీఆర్ఎస్ దళితున్ని సీఎం చేస్తానని చేయలేదు. కుటుంబ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ స్కాముల్లో భాగస్వాములు, కాంగ్రెస్ 2జీ కుంభకోణం చేస్తే బీఆర్ఎస్ నీటి పారుదల ప్రాజెక్టులో అవినీతి చేసింది. రాష్ట్రం బయటికి వెళ్లి అవినీతి పార్టీలతో కలిసి అవినీతి చేశారు. మోదీ మీ దగ్గర ఓటు తీసుకుని కుటుంబ సభ్యులకు కుర్చీ ఇవ్వడు. వారి బ్యాంకు బ్యాలెన్సులు పెంచడు. 140 కోట్ల మంది మోదీ కుటుంబ సభ్యులే. మోదీ కుర్చీలో కూర్చొని సుఖ పడడు. చాలా కాలం సీఎంగా, ఇప్పుడు పీఎంగా నాకు సేవ చేసే అవకాశమిచ్చారు. ఇన్నేళ్లలో ఒక్కరోజు కూడా నేను నా కోసం వాడుకోలేదు. నేను ఏమైనా చేశానంటే, రాత్రి పగలు కష్టపడ్డానంటే 140 కోట్ల మంది ప్రజల కోసమే. ఇందుకే మోదీ గ్యారెంటీ అంటే గ్యారెంటీ పూర్తి చేసే గ్యారెంటీ. ఆర్టికల్ 370 రద్దు చేస్తామంటే చేశాం. రాముడు సొంతింటికి వస్తాడని చెప్పాం. వచ్చాడు. దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో అగ్రభాగంలో నిలిపాం. ఇది మోదీ గ్యారెంటీ . తెలంగాణలో పేదల కోసం ఒక కోటి బ్యాంకు ఖాతాలు తెరిచాం. తెలంగాణలో 1 కోటి 50 లక్షల మందికి బీమా చేశాం. తెలంగాణలో 67 లక్షల కంటే చిన్న వ్యాపారులకు ముద్ర రుణాలు వచ్చాయి. 80 లక్షల కంటే ఎక్కువ మందికి ఆయుష్మాన్ భారత్? లబ్ధి చేకూరింది. తెలంగాణ ప్రజలకు నేను మాటిస్తున్నాను. ఒక్క అవినీతి పరున్ని వదలను. అవినీతిపై పోరాడేందుకు నాకు ఆశీర్వాదం ఇవ్వండి. అని మోదీ విజ్ఞప్తి చేశారు. ఈ సభలో కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ చీఫ్ కిషన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్, నల్గొండ, సికింద్రాబాద్, మహబూబ్‌నగర్ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులు పాల్గొన్నారు.



## బీఎస్పీకి ఆర్ఎస్ ప్రవీణ్ రాజీనామా

హైదరాబాద్: బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ (బీఎస్పీ)కి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుడ్‌బై చెప్పారు. బీఎస్పీ పార్టీ తెలంగాణ చీఫ్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. 'బహుజన్ సమాజ్ పార్టీని వీడాలని నిర్ణయించుకున్నాను. నా నాయకత్వంలో తెలంగాణలో ఇటీవల కాలంలో తీసుకున్న నిర్ణయాల (వాటికి ఎంత మంచి ప్రాముఖ్యత ఉన్నా) వల్ల బీఎస్పీ వంటి గొప్ప పార్టీ ఇమేజ్ దెబ్బతినడం నాకు ఇష్టం లేదు' అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో భేటీ కానున్నారు. ఇటీవల బీఆర్ఎస్-బీఎస్పీ పార్టీలు లోక్‌సభ ఎన్నికల కోసం పొత్తు ఖరారు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీఎస్పీకి రాజీనామా చేసిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తులో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలలోని నాగర్‌ర్నూల్‌తో పాటు హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల నుంచి బీఎస్పీ పోటీ చేస్తుందని ఆ పార్టీ తెలంగాణ చీఫ్‌గా ప్రవీణకుమార్ ప్రకటించారు. నాగర్‌కర్నూల్ స్థానం నుంచి స్వయంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్(ఆర్ఎస్‌పీ) ఎన్నికలో బరిలో దిగనున్నారని బీఎస్పీ ప్రకటించింది. ఇక హైదరాబాద్ స్థానం నుంచి ఎవరు పోటీ చేయాలన్నదానిపై బీఎస్పీ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ఇలాంటి తరుణంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఎస్పీకి రాజీనామా చేయటం పార్టీకి పెద్ద షాక్ అని పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది.



## ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు: ఈసీ

ఢిల్లీ : దేశవ్యాప్తంగా ఎన్నికల నగారా మోగింది. నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలతో పాటు లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం శనివారం ప్రకటించింది. ఢిల్లీలో విజ్ఞాన్‌భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ మేరకు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించారు. జూన్ 16తో ప్రస్తుత లోక్‌సభ కాలపరిమితి ముగుస్తుందని, ఆలోపు సార్వత్రిక ఎన్నికలకు ఈసీ సమగ్రమైన ఏర్పాట్లు చేసిందన్నారాయన. దేశవ్యాప్తంగా ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ జరగనుందని సీఈసీ ప్రకటించారు. ఏప్రిల్ 19న తొలి దశ పోలింగ్ ఉంటుందని తెలిపారు. ఏప్రిల్ 26న రెండో దశ, మూడో దశలో మే7వ తేదీన, మే 13న నాలుగో దశలో, మే 20వ తేదీన ఐదో దశ పోలింగ్, మే 25న ఆరో దశ, జూన్1న ఏడో దశ పోలింగ్ ఉంటుందని సీఈసీ తెలిపారు. నేటి నుంచి జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉండనుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీలకు సైతం ఎన్నికల తేదీలను రాజీవ్ కుమార్ ప్రకటించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నేపథ్యంలో.. తక్షణమే ఎన్నికల కోడ్ దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తుందని సీఈసీ రాజీవ్ కుమార్ తెలిపారు. అలాగే దేశవ్యాప్తంగా 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు కూడా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈసీ షెడ్యూల్ ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో లోక్‌సభకు నాలుగో దశలో .. మే 13 వ తేదీనే ఏపీ(అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌తో పాటు), తెలంగాణలో పోలింగ్ జరగనుంది. అలాగే.. కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక కూడా ఇదే తేదీన జరగనుంది. జూన్ 4వ తేదీన ఫలితాలు వెల్లడికానున్నాయి.

## వైసీపీ అసెంబ్లీ అభ్యర్థుల జాబితా విడుదల

### గుడివాడ నుంచి కొడాలి నాని, నగరి నుంచి రోజా ఖరారు

**ఇడుపులపాయ నుంచి అభ్యర్థుల జాబితాను ప్రకటించిన వైసీపీ**

**అభ్యర్థుల పేర్లను చదివిన ధర్మాన ప్రసాదరావు**

**32 మంది అభ్యర్థులను పక్కన పెట్టిన జగన్**



ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్న 175 మంది అభ్యర్థుల జాబితాను వైసీపీ ప్రకటించింది. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో ఇడుపులపాయలో జాబితాను విడుదల చేశారు. మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. తుది జాబితాలో 32 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను పక్కన పెట్టారు.

## బీజేపీ అంటే బాబు, జగన్, పవన్: విశాఖ సభలో తెలంగాణ సీఎం రేవంత్

విశాఖ స్టీల్ ప్లాంట్ మైదానం వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏపీ సీఎం జగన్, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లపై విరుచుకుపడ్డారు. శనివారం సాయంత్రం విశాఖ స్టీల్ ప్లాంట్ మైదానంలో జరిగిన 'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఏపీలో జగన్, చంద్రబాబు ఎవరు గెలిచినా మోదీ వైపే ఉంటారని విమర్శించారు. బీజేపీ అంటేనే బాబు, జగన్, పవన్ కల్యాణ్ అని కొత్త అర్థం చెప్పారు. ఇప్పుడు ఏపీకి కావాల్సింది పాలకులు కాదని... ఢిల్లీలో ప్రశ్నించే గొంతు అన్నారు. మనం తెలుగువాళ్లం.. మనమంతా అన్నదమ్ములం... రాష్ట్రాలుగా విడిపోయినా తెలుగువారిగా కలిసి ఉందామన్నారు. ఏపీలో పదేళ్ళుగా ప్రశ్నించే గొంతుకలు లేవన్నారు. ఢిల్లీలో ఉన్న మోదీ ఇక్కడి వారి ద్వారా ఏపీని శాసించాలని అనుకుంటున్నారని ఆరోపించారు. జగన్, చంద్రబాబు ఏపీ ప్రయోజనాల కోసం ఈ పదేళ్లలో ఎప్పుడూ కొట్లాడలేదని విమర్శించారు. ఢిల్లీని అడిగి.. ప్రశ్నించి ఏపీకి లాభం చేసే నాయకులు లేకుండా పోయారన్నారు. ఏపీలో మళ్లీ వారిద్దరిలో ఎవరు గెలిచినా మోదీ దగ్గరకే వెళతారని గుర్తించాలన్నారు. జగన్, చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు మోదీని ఎదిరించి నిలిచే శక్తి ఉందా? అని ప్రశ్నించారు.



# సాగునీటిని అందించి, పంటలను కాపాడండి

## కలెక్టరేట్ ఎదుట ధర్నాలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి






కరీంనగర్ జన సముద్రం న్యూస్ మార్చ్ 16: పంటలకు సాగునీరు లేక పొట్ట కొచ్చిన పంటను కాపాడేందుకు అరగోస పడుతున్నారని, జిల్లావ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయని., ప్రాజెక్టులలో ఉన్న నీరును సక్రమంగా వినియోగించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమై, రైతుల విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. పంటలకు సాగునీరు అందించాలని, ప్రాజెక్టులలో ఉన్న నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనేక రిజర్వాయర్లు ఉన్న సాగునీరు కోసం రైతులు నానా తంటాలు పడుతున్న దయనీయ పరిస్థితులుతలెత్తయన్నారు. కాలువల ద్వారా సాగునీరు అందించి రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. రైతులు పంటను కాపాడుకోవడానికి , నీళ్ల కోసం అవస్థలు పడుతున్నా , రైతుల సమస్యను పరిష్కరించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని,, రిజర్వాయర్లలో ఉన్న నీటిని సక్రమంగా వినియోగించలేని అసమర్ధ ప్రభుత్వం రాష్ట్రంలో ఉందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి నీటి లభ్యత అధికంగా ఉన్న, అనవసరంగా నీటిని గోదావరి పాలు చేసిన ఘనత గత ప్రభుత్వానిదన్నారు. కనీసం కుంటలు, చెరువులు నింపుదామన్న సోయి, కాలువలకు నీళ్లు ఇచ్చి పంటలను కాపాడుదామన్న ధ్యాస గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. జిల్లాలోని అనేక ప్రాంతాలు సాగునీటి కోసం పంట పొలాలు తల్లడిల్లుతున్న సాగునీటిని అందించకపోవడం దారణమన్నారు. భూగర్భ జలాలు పడిపోయాయని, నీటిని సక్రమంగా సరఫరా చేయకపోవడంతో పరిస్థితి మరింత దయనీయంగా ఉందని, రైతులు సాగునీటి కోసం బోర్లు బావుల పై ఆధార పడాల్సిన పరిస్థితి వచ్చిందని, కొత్త బావులు తవ్వకుంటూ బోర్లు వేస్తూ పంటలను కాపాడేందుకు సర్వశక్తులు దారపోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికోచ్చిన పంట కోసం రైతులు పడుతున్న కష్టం దయనీయంగా ఉన్నా మానవ కోణంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమస్య పరిష్కారం కోసం పనిచేయడం లేదన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు కింద సాగవుతున్న భూములకు , చివరి ఆయకట్టు ప్రాంతాలకు , ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద సాగు అవుతున్న పంట పొలాలకు తక్షణం నీరు అందించి ఆదుకోవాలని , సాగునీటిని విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ , ఉపాధ్యక్షులు గుర్రల వెంకటరెడ్డి, దండు కొమురయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర, ఎడమ సత్యనారాయణ రెడ్డి, సుధాకర్, జానపట్లస్వామి, అసెంబ్లీ కన్వీనర్ లు, జగన్ రెడ్డి, లక్ష్మారెడ్డి , గౌతమ్, శ్రవణ్ , జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, నాయకులు రాజు, సంపత్, శ్రీనివాస్, తిరుపతి, నాంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా పరిమి నియామకం

నైరుతి వార్త మార్చి 16 జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.

సీనియర్ కాంగ్రెస్ నేత, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తు అందరితో సన్నిహితంగా ఉండే పరిమి. శ్రీనివాస్ ను భద్రాచలం మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమించారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పొందెం. వీరయ్య నుండి మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా నియామక ఉత్తర్వులు శ్రీనివాస్ అందుకున్నారు.మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీనివాస్ కు పార్టీ లీడర్స్ అభినందనలు తెలిపారు.దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా వీరమాచినేని నియామకం. భద్రాచలంతో పాటుగా దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా వీరమాచినేని. వినీల్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పొదెం.వీరయ్య నియమించారు.



## రైతన్నలకు ఇంకెన్నాళ్లు ఈ అప్పుల బ్రతుకులు

## తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఇంగే భాస్కర్

ఎల్కతుర్తి మార్చ్ 16 జన సముద్రం (న్యూస్,)

ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో రైతన్నకు ఇంకెన్నాళ్లు ఈ అప్పుల బతుకులు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గోడ పోస్టర్ విడుదల చేశారు ఈ సందర్భంగా వరికెల కిషన్ రావు మాట్లాడుతూ రైతుల మేలు చేసే పార్టీని గెలిపిద్దాం అని కేంద్రంలో రైతు రాజ్యం స్థాపించుకుందామని అన్నారు దేశం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ మనకి ఈ అప్పుల బతుకులకు మన ఓటుతో రైతు రాజ్యం స్థాపించుకుంటేనే మనం గౌరవంగా బతకలో అని అన్నారు ఈ సందర్భంగా 5 తీర్మానాలు సమావేశం లో ప్రవేశపెట్టారు లాభసాటి ధర రైతు పండించిన పంట సాగు ఖర్చులకు మూడు రేట్లు ఎక్కువగా ఉండే విధంగా కనీసం మద్దతు ధర నిర్వహించాలని ఎం ఎస్ పి కి చట్టబద్రత ప్రకటించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని పంట బీమా పథకంలో బీమా ప్రీమియం మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరించి పంట నష్టం జరిగిన నెల రోజుల్లోపు సంబంధించిన రైతుకు నష్టపరిహారం అందించే విధంగా చట్టం అమలు చేయాలని అన్నారు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీలతో సంబంధం ఉన్న వ్యవసాయ పనులకు సంబంధించిన రైతు 50 శాతం శాతం ఖర్చు భరించే విధంగా అనుసంధానం చేయాలని కోరారు పంట రుణాలపై రైతులతో పాటు కౌలు రైతులకు సాగు చేస్తున్న ప్రతి ఎకరా పంటకు రుణాలు అందించాలని అలాగే తప్పించుకోలేని అత్యవసర ఖర్చులు పరిస్థితులు వచ్చినప్పుడు కౌలు రైతులకు పంట రుణాలకు అదనంగా షూరిటీ లేకుండా రుణాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బిక్షపతి నడి కూడా మండల అధ్యక్షులు వంకే రాజు రైతు నాయకులు హింగే రవీందర్ సూకినే సుధాకర్ రావు పిట్టల మహేందర్ తంగెడ నగేష్ మహేందర్ ఎల్తూరి సామి కడారి రాజు ముడిగడప శేషు ఎర్రబెల్లి సంపత్ రావు బచ్చు వెంకట్రావు ఎండి మదర్ ఇరువాలా సతీష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు



## పట్టణంలో పొట్టి శ్రీరాములు123 వ జయంతి వేడుకలు

జనసముద్రం న్యూస్.అశ్వారావుపేటలో పొట్టి శ్రీరాములు 123 వ జయంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు మండల ఆర్యవైశ్య సంఘం పట్టణ, ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ జల్లిపల్లి దేవరాజు, మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష 53 రోజులు చేయటం వలన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని కానీ కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు వలన ఆంధ్ర ,తెలంగాణ 2014 సంవత్సరం విడిపోవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జల్లిపల్లి లోకనాథ్ గుప్త, జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు సీమకుర్తి వెంకటేశ్వరరావు, , జిల్లా ఆర్య వైశ్య సంఘ నాయకులు కొనిజర్ల ఉమామహేశ్వరరావు, గుడివాడ కృష్ణ ,కంచర్ల రామారావు ,ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, చీమకుర్తి సుబ్బారావు ,సమయమంతుల మహేశ్వరరావు, దారా పుల్లారావు నడిపల్లి చందు ,దోపగుంట్ల శ్రీను, సత్యవరపు బాలయ్య, ముత్తాసమాకర్ ,కర్పూరపు సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్ కు నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

ఎల్కతుర్తి మార్చి 16 జనసముద్రం న్యూస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న. ఎంపీపీ మేకల స్వప్నబిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ బిజెపి కక్ష సాధింపు చర్యల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీని అణిచివేసే ప్రక్రియ ప్రారంభించారని కెసు సుప్రీంకోర్టులో ఉండంగా ఇలాంటి దాడులు చేయడం పనికిమాలిన చర్య అని దుయ్యబట్టారు బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఈడి ఐటి సిబిఐ లతో దాడులు చేయించడం ద్వారా తన దారికి తెచ్చుకోవడం కోసం బిజెపికి అలవాటైపోయిందని అన్నారు కండువా కప్పుకోగానే కేసులను పక్కన పెట్టడం బిజెపి నైజం అన్నారు కవిత పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్. వైస్ ఎంపీపీ తంగేడ నాగేష్. రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి. ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు. సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్.రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్. . మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి. సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్. జాగృతి మండల అధ్యక్షులు విక్రం గౌడ్. సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి.సూరయ్య. వెంకటేష్ యాదవ్.శివాజీ . రాజేశ్వరరావు.సమ్మయ్య. మొగిలి.కమ్రుద్దీన్.వెంకట్రావు. సంపత్ రావు .సాతూరి చంద్రమౌళి. అల్లకొండ రాజు. అంబాల రాజ్ కుమార్. రవి. దేవేందర్ రావు.కమలాకర్ రావు. యూత్ నాయకులు కృష్ణ సాయి . స్వామి.రంజిత్ కుమార్. కార్తీక్. శివ.స్వామి రావు. అనిల్. మహిళ ప్రజా ప్రతినిధులు.ప్రజా ప్రతి నిధులు.మాజీ ప్రజాప్రతినిధులు.సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## చదువుల్లో ఆటల్లో రాణిస్తున్న కె రూప



బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, మార్చ్ 16 :- బీహార్ రాష్ట్రం పాట్నాలో 10.03.24 నుంచి 15.03.24 వరకు జరిగిన 68వ జాతీయస్థాయిలో బాల్ బ్యాట్మెంటన్ పోటీలో తెలంగాణ రాష్ట్ర జట్టు నుండి మినీ మిక్స్ డబుల్ విభాగంలో తృతీయ బహుమతి గెలిచి సత్తా చాటిన కె రూప, తెలంగాణ రాష్ట్రానికి ఖమ్మం జిల్లాకు ఆదర్శంగా నిలిచింది. కే రూప స్థానిక టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ (మధిర) బోనకల్ నందు 9వ తరగతి చదువుతున్నది. చదువుతోపాటు ఆటల్లో రాణిస్తున్న నన్ను ప్రిన్సిపాల్ బి పార్వతి, పి ఈ టి సరోజిని, స్కూల్ అధ్యాపక బృందం ఎంతగానో ప్రోత్సహిస్తున్నారుని క్రీడాకారిణి రూప వివరించింది. ఈమె విజయం సొసైటీ క్రీడాకారులకే ఆదర్శంగా నిలుస్తుందని ప్రిన్సిపాల్ బి పార్వతి, కోచ్ లింగయ్య, ప్రధాన కార్యదర్శి దొంతు శ్రీనివాసరావు, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## ఎమ్మెల్యే జారె ను సన్మానించిన ఎంపీపీ జల్లిపల్లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనసముద్రం న్యూస్. అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి మొదటి సారిగా వచ్చిన అశ్వారావుపేట నియోజక వర్గ శాసన సభ్యులు జారే.ఆదినారాయణ ను శాలువాతో సత్కరించి మెమెంటో అందజేసిన అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లు వేముల భారతి, కో ఆప్షన్ నెంబర్ పాషా ఎంపిడిఓ శ్రీనివాస రావు, ఎం పి ఓ సీతా రామరాజు, యూ డి సి. కుమారి, ఎల్ డి సి శ్రీనివాసరావు,టైపిస్ట్ ప్రసాద్, ఈవో హరికృష్ణ,కార్యదర్శి శ్రీరామమూర్తి మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేసిన:బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాశం మహేష్

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.16,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం కూనూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష రాయడానికి పరీక్ష ప్యాడ్ లు పెన్నులు పంపిణి చేసిన కూనూరు బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్.ప్యాడ్ లు పెన్నులు పంపిణి చేస్తు గ్రామశాఖ అధ్యాక్షులు పాశం మహేష్ మాట్లాడుతూ బాగా చదివి పరీక్షలు బాగా రాసి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేస్తూ 10వ తరగతి విద్యార్థులకు పలు సలహాలు ఇస్తూ ఈ అవకాశం ఇచ్చిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీర్య నాయక్, ఉపాధ్యాయులు రాజగోపాల్ రెడ్డి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి డా బి.ఆర్ అంబేద్కర్

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్

తుంగతుర్తి ప్రతినిధి మార్చి 16 జనసముద్రం న్యూస్

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన భవనాన్ని ప్రారంభిచి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ మాట్లాడుతూ....బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దేశ ప్రజలందరికీ హక్కులు రిజర్వేషన్ కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు శనివారం మండల కేంద్రంలో ఒక కోటి రూపాయల వ్యయంతో తలపెట్టిన అంబేద్కర్ నూతన భవనాన్ని ప్రారంభించి ,మాట్లాడారు. అనంతరం మండల డి జే ఎఫ్ జర్నలిస్టులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటాన్ని ఎమ్మెల్యేకు అందించారు.దేశంలోని ప్రజలంతా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ లో హక్కులు రిజర్వేషన్ను సద్వినియోగం చేసుకొని యువత ఉచిత విద్యను స్వీకరించి ఉన్నతమైన ఉద్యోగాలు పొందాలని కోరారు. ప్రతి వ్యక్తి జీవితంలో విద్యకు ప్రాముణ్యత ఇచ్చినప్పుడే జీవితంలో స్థిరపడతారని విజయం సాధిస్తారని అన్నారు. రానున్న రోజుల్లో ప్రక్కన రెండు నూతన గదులను ఏర్పాటు, చుట్టు ప్రహరీని ఏర్పాటు చేస్తారని హామీ ఇచ్చారు. నియోజకవర్గం లోని ప్రజలంతా ఈ భవనాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని రాజకీయాలకతీతంగా అభివృద్ధిలోకి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో.... డి ఈ ప్రభాకర్, ఏఈ కృష్ణమూర్తి తహసిల్దార్ చామల రమణారెడ్డి, ఎంపీవో భీమ్ సింగ్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఓరుగంటి సత్యనారాయణ, తిరుమల ప్రగడ కిషన్ రావు, మడ్డి కృష్ణమూర్తి, పెండెం రామ్మూర్తి ప్రవీణ్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, అజయ్ కుమార్, గంగరాజు యాదవ్, గుండ గాని మహేందర్ గౌడ్, ఆకారపు ముత్తు లింగం, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబ తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ కవితను బేషరతుగా విడుదల చేయాలి

## బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి ప్రతినిధి మార్చి 16 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ కవిత ను బేశరథ్గా విడుదల చేయాలని అరెస్టును ఖండిస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు లబ్ధి పొందాలని అక్రమంగా అరెస్టు చేశారని, తెలంగాణ కోసం ఉద్యమాలు, పోరాటాలు చేసిన వాళ్ళమని అక్రమ అరెస్టులతో భయపడేది లేదని అన్నారు. అక్రమ అరెస్టును మండల పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో.... బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, బర్ల సోమన్న, గోపగాని వెంకన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు రోడ్ ఎక్కకముందే సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం చేయాలి

### బిఆర్ఎస్ బిసీ సెల్ అధ్యక్షులు మావురపు మహేష్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి పట్టణంలో నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్ పనులు ముందుకు సాగడం లేదు. పట్టణ ప్రజలు నిరసనకు దిగకముందే రోడ్డు పనులను ప్రారంభించాలని బిఆర్ఎస్ బిసీ సెల్ అధ్యక్షులు మావురపు మహేష్ డిమాండ్ చేశారు. పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. పట్టణంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు పై కనీసం నీళ్ళు చల్లకపోవడం వల్ల దుమ్ము ధూళి వలన వాహనం వెనక మరొక వాహనం వెళ్ళే పరిస్థితి లేదు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్పందించి వెంటనే పనులు మొదలు అయ్యేలా చూడాలని కోరారు

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ కెసిఆర్ ని రాజకీయంగా ఎదుర్కోలేక



అప్రజాస్వామికంగా జరిగిన ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్ కు నిరసనగా ఈ రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ %శ% రోడ్డు లో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, మాధవరం రోజాదేవి,రంగారావు, మాజీ కార్పొరేటర్ సాయి బాబా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు ,కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేసిన గౌరవ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీశేరిలింగంపల్లి మియాపూర్ డివిజన్ మార్చ్ 16 జనసముద్రం న్యూస్ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఎమ్మెల్సీ కవిత గారిని అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అని , అరెస్ట్ ను తీవ్రంగా కండిస్తున్నాం అని,కవిత అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాంఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం బీజేపీ, కాంగ్రెస్ కలిసి కుట్ర పన్నాయి అని కేసీఆర్ ని రాజకీయంగా ఎదుర్కోలేక దొడ్డి దారిన కక్ష్యపూరిత చర్యలకు తెర లేపినది అని, ఈడి,ఐటి సంస్థల తో ప్రత్యర్థి పార్టీలను తన గుప్పిట్లో పెట్టుకోవాలని మోడీ చూస్తున్నారు అని ,ఇది ఎంతకాలం నిలవది అని , మోడీ ప్రచారం కు వచ్చే రాష్ట్రం తో పాటు ఈడీ, ఐటి వారిని తీసుకొని వస్తారు అని ,గత పదేండ్లుగా ఇదే జరుగుతుంది అని, నిన్న మల్కాజిగిరి రోడ్ షో లో పాల్గొనడానికి వచ్చిన మోడీ అదే సమయంలో ఈడి రైడ్స్ జరగడం బట్టి ఇది కక్ష్య పూరిత చర్యగా అర్థం అవుతుంది అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం కక్ష్య పూరిత చర్య గా అభివర్ణించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ ఇటువంటి బెదిరింపులకు భయపడే మనిషి కాదని, ఎన్నో అడ్డంకులు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రం సాధించిన ఘనత కేసీఆర్ గారికే దక్కుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.కెసిఆర్ నీ రాజకీయంగా ఎదురుకోలేకనే బిజెపి, కాంగ్రెస్ ఒక్కటి అయ్యాయి అని, సుప్రీం కోర్టు చెప్పిన మాటలకు విరుద్ధంగా ఈడి అరెస్ట్ చేయడం సరికాదు అని, పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను దెబ్బతీయడం కోసం ఈ అరెస్ట్ అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.సాయంత్రం ఆరు గంటల తరువాత ఒక మహిళ అని చూడకుంటా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం అని, చట్టానికి వ్యతిరేఖంగా ఈడి వ్యవహరిస్తుంది అని, న్యాయస్థానాలపై మాకు పూర్తి విశ్వాసం ఉందని,కవిత గారు నిజాయితీ తో బయటకు వస్తుంది అని గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ,గౌరవ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధాసంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట

### శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి లోని భారతి నగర్ డివిజన్, ఓల్డ్ ఎంఐజీ లో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథి గా పాల్గొన్న హాఫీజ్పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి భారతి నగర్ మార్చ్ 16 జనసముద్రం న్యూస్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు పెద్ద పీట వేస్తూ మహాలక్ష్మి, గృహలక్ష్మి వంటి పథకాలను ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల లోపే అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధి తెలియజేస్తుందని పేర్కొన్నారు పూజిత జగదీశ్వర్ గౌడ్.తెలంగాణ ఆడపడుచులను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం ఇవ్వడానికి ముందుకు రావడం శుభసూచికం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతి నగర్ వాసులు మరియు కాంగ్రెస్ పార్టీ మహిళలు, పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

### తెలంగాణ విద్యార్థి యువజన సమితి (TVYS) రాష్ట్ర అధ్యక్షుడు కర్ర శ్రీధర్ రెడ్డి



జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చి 16: ఈనెల 18వ తేదీ నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్ష విద్యార్థులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరాడు ప్రతి పరీక్ష కేంద్రంలో మంచినీరు విద్యుత్ ఉండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు ప్రతి పరీక్ష సెంటర్లో వైద్య బృందం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఏ లాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు అదేవిధంగా ప్రతి గ్రామం నుండి విద్యార్థులకు ఇబ్బందులు కలగా కుండా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని అతడు అధికారులకు తెలియజేశారు.



## వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే జారే

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ( జనసముద్రం న్యూస్) అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో లేఖర్ల సమావేశం ఏర్పాటు చేసిన అశ్వరావుపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల అమలు, మరియు నియోజకవర్గం లో ఈ 100 రోజుల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు. తాను గెలిచిన మూడు నెలల్లో సీసీ రోడ్ల నిర్మాణం పాఠశాలల అభివృద్ధితాగునీటి సమస్యల పరిష్కారం డ్రైనేజీ వ్యవస్థ ప్రభుత్వ హాస్పిటల్స్ లో మౌలిక సదుపాయాలు,అనారోగ్యం తో ఉన్న నిరుపేదలకు వైద్యం కోసం ఇచ్చిన ఎల్ ఓ సి లు రహదారుల మరమ్మత్తులు.అలాగే మీ ఎమ్మెల్యే మీ ఇంటికి ప్రతిరోజూ ప్రజాపాలన వంటి కార్యక్రమాల ద్వారా తాను ఈ మూడు నెలలలో చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సహకారంతో ఈ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అతి తక్కువ కాలంలో ఇన్ని నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు,అశ్వారావుపేట నియోజకవర్గం లో గ్రూపు రాజకీయాలు ఉన్నాయని. మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఏ గ్రూపు రాజకీయాలు లేవు అని నన్ను ఎన్ని తట్టి ముందుకు నడిపించి నన్ను ఈ రోజు ఈ స్థానంలో నిలబెట్టినకొత్త పాత నాయకులు కార్యకర్తలను నాకు రెండు కళ్ళతో సమానమని అందర్నీ నేను సమానంగా చూసుకుంటారని. ఎవరు అధైర్య పడవద్దు అని ఉన్నారు, ఈ కార్యక్రమంలో. సుంకవల్లి వీరభద్రరావు. మొగళ్ళపు చెన్నకేశవరావు. జూపల్లి ప్రమోద్. తుమ్మా రాంబాబు. చిన్నంశెట్టి సత్యనారాయణ. బత్తిన పార్థసారథి. కానూరి మోహన్రావు. నందు రమేష్. మి%శీ%డా హరి. బూసి పాండురంగ. బండారు మహేష్. నవీన్. ఎస్కే పాషా.కొప్పుల శ్రీను.వేముల భారతీ ప్రతాప్.తదితరులు పాల్గొన్నారు,



## దేవత్ పల్లిలో పోషక పక్వాడ కార్యక్రమం

జన సముద్రం న్యూస్ దేవత్ పల్లి మార్చి 16 నాంపల్లి మండల పరిధిలోని దేవత్ పల్లి గ్రామంలో ఘనంగా పోషక పక్వాడా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ శశికళ మేడం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణి, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రంలోనే భోజనం చేయాలన్నారు. 3నుంచి 6సంవత్సరాలలోపు పిల్లలు అంగన్వాడీ కేంద్రాల్లో విద్యను అభ్యసించడం వల్ల ఆటపాటలతో కూడిన విద్యాభ్యాసం మంచి అలవాట్లు, సంభాషణ వంటి అనేక కార్యక్రమాల ద్వారా పిల్లలకు సామాజిక అవగాహన కలుగుతుందన్నారు. స్థానికంగా దొరికే కూరగాయలు, ఆకుకూరలు పండ్లు, రాగులు సజ్జలు జొన్నలు తదితర చిరు ధాన్యాలను తినడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అంగన్వాడీ టీచర్స్, ఆయాలు సమయపాలన పాటించాలన్నారుఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బి.లలిత, ఆయమ్మ ఊషమ్మ తల్లులు,పిల్లలు గర్భిణీలు గ్రామస్తులు తదితర పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణి

జన సముద్రం న్యూస్ మార్చి 16 నాంపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో శనివారం రోజునా పదవ తరగతి విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది.సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ,పాఠశాల ఎస్ఓ విజయ, మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యంగా ఉండి పరీక్షలు రాయాలని ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నాడు.ఇప్పటికే దాదాపు అన్ని పాఠశాలల్లో టెన్త్ సిలబస్ 90శాతం పూర్తయినట్లు.అలాగే విద్యాశాఖ సూచించిన ప్రణాళిక మేరకు ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని. వీటి వల్ల విద్యార్థుల్లో కొంత ఆత్మవిశ్వాసం పెరుగుతోందని మురళీ కృష్ణ అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక పాటు విద్యార్థులకు తరగతులు నిర్వహించాలని ఆయా సబ్జెక్టుల్లో విద్యార్థులకు ఎదురవుతున్న సందేహాలను ఎప్పటికప్పుడు తెలియపరచలని వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని పెడుతూ గత ప్రశ్నా పత్రాల్లో అడిగిన ప్రశ్నలు.. ఏ స్థాయిలో అడిగారనే విషయాన్ని విద్యార్థులకు వివరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ అన్నాడు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా సోషల్ మీడియా సభ్యులు ముదిగొండ సైదయ్య వెంకటేష్.సైదులు తదితరులు పాల్గొన్నారు



## కుల సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం

జన సముద్రం బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 16,

మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో మేర కుల సంఘం తాండూరు మండల అధ్యక్షుడు మంతెన శివకృష్ణ ఆధ్వర్యంలో ఐబి చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం శివకృష్ణ మాట్లాడుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కుల సంఘాలు మరింత బలపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కులవృత్తులు వారి స్వయంకృషితో ఎదిగే విధంగా ప్రోత్సహించడం సంతోషకరమన్నారు.రానున్న రోజుల్లో కుల సంఘాల కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలుతోపాటు కార్పొరేషన్ల ఏర్పాటు ఆలోచన అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మేర సంఘం నాయకులు మాడిశెట్టి విజయ్ కుమార్, రామగిరి సంజీవ్, రామగిరి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## మార్చ్ 18 నుంచి జరుగ బోయే పది పరీక్షలను పక్కడ్బందిగా నిర్వహించాలి

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చి 16: మార్చి 18 నుంచి జరగబోయే 10 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి అలాగే పరీక్షకేంద్రాల వద్దనిఘా నుఏర్పాటు చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ డిమాండ్ చేశారు. పది పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాలో సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని పరీక్ష కేంద్రలలో నిరంతరం విద్యుత్ సర ఫరాతో పాటు సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసు కోవాలని. ప్రథమ చికిత్స అందించేందుకు మందులు ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలుచేపట్టాలని కేంద్రాల వద్ద ఏఎన్ఎంలను, ఆశావర్క ర్లను నియమించడంతో పాటు టెంట్, తాగునీటి వసతి కల్పించాలని. విద్యా ర్థులు పరీక్షలకు సమయా నికి హాజరయ్యేలా అధికా రులు ఏర్పాట్లు చేయాలని, ర్యాంకుల కోసం కార్పొరేట్ విద్యాసంస్థలు అడ్డదార్లు తొక్కే అవకాశం ఉందని, అటువంటి వాటికి అధికా రులు అడ్డుకట్ట వేయాలని, అలా జరిగిన నేప థ్యంలో అ విద్యాసంస్థ ల గుర్తింపు రద్దు చేయాలన్నాలని రాము యాదవ్ డిమాండ్ చేశారు



## భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిరసన

సైదాపూర్ జన సముద్రం న్యూస్ మార్చ్ 16: BRS పార్టీ సీనియర్ నాయకురాలు భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత గారిబిలి అక్రమ అరెస్టును నిరసిస్తూ వే సై దా పూర్ మండల కేంద్రము లో భారత రాష్ట్ర సమితి మండల శాఖ అధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది ఈ కార్యక్రమం లో. మండలపార్టీ అధ్యక్షులు సోమరపు రాజయ్య వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి సహకార సంఘం అధ్యక్షుడు బిల్లా వెంకటరెడ్డి ఎంపీటీసీ తోంట ఓదెలు మాజీ సర్పంచులు చంద శ్రీనివాస్ కొండ గణేష్ .కొత్త రాజిరెడ్డి మండల కొప్షన్ సభ్యులు ఎండీ ఇమామ్ భారత రాష్ట్ర సమితి మండల ప్రధాన కార్యదర్శి చెలమల్ల రాజేశ్వర రెడ్డి సహ కార సంఘం ఉపాధ్యక్షులు జి శ్రీనివాస్ బార స గ్రామ అధ్యక్షులు గొల్ల పల్లి శ్రీనివాస్ .ఎసిక అయిలయ్య పొడిషెట్టి శ్యామ్ మలుగు సంపత్ సీనియర్ నాయకులు పీ తిరుపతి గౌడ్. వి మోహనరావు. పి రవీందర్ గౌడ్. టీ రజనీకాంత్.నరసింహా చారీ చడా ఆదిరెడ్డి .గుళ్ళ అశోక్ దూల సురేశ్. బి అనీల్ .కొమరయ్య. బి జైపాల్.నిఖిల్ నరేష్ .చింతల రవీందర్ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు






## లోక్ సభ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి

### తెలంగాణ ప్రజల సమస్యలు తీర్చడానికి మోడీ గ్యారెంటీ చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధికి విశ్వన్న షూరిటీ అని పేర్కొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ఇంచార్జీ రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ మార్చి 16 జనసముద్రం న్యూస్కొండాపూర్ డివిజన్, మై హెూమ్ భూజ గేటెడ్ కమ్యూనిటీ వారు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సమావేశం లో చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సాఫ్ట్వేర్ రంగ%శీ% నిపుణులతో, సీనియర్ సిటిజన్స్ తో రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మరొకసారి దేశంలో మోడీని, చేవెళ్ల పార్లమెంట్ లో భారతీయ జనతా పార్టీని గెలిపించడానికి తమరి పూర్తి మద్దతు కావాలని కోరారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ వారు కొన్ని సమస్యలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం కోసం గెలిచిన వెంటనే స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నరసింహ రాజు, పవన్, అరవింద్, సంతోష్, ప్రసాద్ ,పురుషోత్తం, అనితా రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్ కు నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

ఎల్కతుర్తి మార్చి 16 జనసముద్రం న్యూస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న. ఎంపీపీ మేకల స్వప్న బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ బిజెపి కక్ష సాధింపు చర్యల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీని అణిచివేసే ప్రక్రియ ప్రారంభించారని కెసు సుప్రీంకోర్టులో ఉండంగా ఇలాంటి దాడులు చేయడం పనికిమాలిన చర్య అని దుయ్యబట్టారు బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఈడి ఐటి సిబిఐ లతో దాడులు చేయించడం ద్వారా తన దారికి తెచ్చుకోవడం కోసం బిజెపికి అలవాటైపోయిందని అన్నారు కండువా కప్పుకోగానే కేసులను పక్కన పెట్టడం బిజెపి నైజం అన్నారు కవిత పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్. వైస్ ఎంపీపీ తంగేడ నాగేష్. రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి. ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు. సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్.రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్. . మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి. సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి



సతీష్. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్. జాగృతి మండల అధ్యక్షులు విక్రం గౌడ్. సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి.సూరయ్య. వెంకటేష్ యాదవ్.శివాజీ . రాజేశ్వరరావు.సమ్మయ్య. మొగిలి.కమ్రుద్దీన్.వెంకట్రావు. సంపత్ రావు .సాతూరి చంద్రమౌళి. అల్లకొండ రాజు. అంబాల రాజ్ కుమార్. రవి. దేవేందర్ రావు.కమలాకర్ రావు. యూత్ నాయకులు కృష్ణ సాయి . స్వామి.రంజిత్ కుమార్. కార్తీక్. శివ.స్వామి రావు. అనిల్. మహిళ ప్రజా ప్రతినిధులు.ప్రజా ప్రతి నిధులు.మాజీ ప్రజాప్రతినిధులు.సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## మహాబాల కేఫ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి హఫీజ్పెట్ డివిజన్ మార్చ్ 16 జనసముద్రం న్యూస్

శేరిలింగంపల్లి హఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని మంజీర రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన మహాబాల కేఫ్ ను గౌరవ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, హఫీజ్పెట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన గౌరవ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, హఫీజ్పెట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్, మహమ్మద్ బేగ్, రఘునాథ్, బాబుమోహన్ మల్లేష్, శ్రీను, కరీం,రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బోనకల్ మండల కేంద్రంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, మార్చ్ 16 :- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత ను ఈడి అధికారులు అక్రమంగా అరెస్టు చేశారంటూ బోనకల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జడ్పిటిసి బానోతు కొండ, పార్టీ మండల కార్యదర్శి మోదుగు నాగేశ్వరరావు లు మాట్లాడుతూ... కావాలనే పార్లమెంటు ఎన్నికలవేళ బిజెపి పార్టీ బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీయాలనే ఇలా కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని వారు విమర్శించారు. ఇలాంటి అక్రమ అరెస్టులతో బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీయాలని చూస్తే రాబోయే రోజుల్లో తగు గుణపాఠం చెప్పవలసి ఉంటుందని వారన్నారు. అక్రమ అరెస్టుకు గురైన కవితకు పార్టీ అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో.. ఆ పార్టీ నాయకులు చల్లి ప్రసాద్, తేలూరి రమేష్, మోర్ల నరసింహారావు, నోముల వెంకటేశ్వరరావు, ధూప కృష్ణ, పండగ సీతారాములు, గోంగూర రమేష్, తదితర నాయకులు పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.



# ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు.. షెడ్యూల్ విడుదల

"మార్చి 16 హైదరాబాద్ జన సముద్రం న్యూస్,విలేఖరి డాక్టర్ విజయకుమార్ పిడుగు ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లో 18వ లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో జరగనున్నాయి. తొలి విడత పోలింగ్ ఏప్రిల్ 19న జరుగుతుంది. అలాగే సార్వత్రిక ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కూడా కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం ఏపీలో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో మే 13నే జరగనున్నాయి. ఇక సార్వత్రిక ఎన్నికల తొలి దశ కు మార్చి 20న నోటిఫికేషన్ విడుదలవుతుందని అన్నారు. ఏప్రిల్ 19న పోలింగ్ జరుతుందని తెలిపారు. ఇక రెండో దశ ఎన్నికలకు మార్చి 28న నోటిఫికేషన్ విడుదల , ఏప్రిల్ 26న పోలింగ్ జరుగుతుంది. అలాగే మూడో దశ నోటిఫికేషన్ ఏప్రిల్ 12న మే 7న పోలింగ్ జరుగుతుంది. నాలుగో దశకు ఏప్రిల్ 18న నోటిఫికేషన్ మే 13న పోలింగ్ నిర్వహిస్తామని చెప్పారు. ఈ ఏపీలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు, తెలంగాణ లోక్ సభ ఎన్నికలు పూర్తి అవుతాయి. అదే విధంగా ఐదో దశ పోలింగ్ మే 20న, ఆరో దశ మే 25న, ఏడో దశ ప

## శ్రీ శివకేశవ స్వామి దేవస్థాన అనువంశిక అర్చక సంక్షేమ కమిటీ అధ్యక్షుడిగా ప్రభాకరచార్యులు



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి మున్సిపల్ పరిధిలోని వేయ్యేళ్ళు నాటి అతి పురాతన శివకేశవ స్వామి దేవస్థాన అనువంశిక అర్చక సంక్షేమ కమిటీ అధ్యక్షుడిగా శ్రీమాన్ సింహాచలం ప్రభాకర్ చార్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వేయ్యేళ్ళనుండి శివ కేశవ స్వామి వారి సేవలో తరిస్తున్న పది అర్చాక కుటుంబాలు శనివారం ఆలయంలో సమావేశమై అనువంశిక అర్చకుల సమస్యలు చర్చించి...అర్చాక కమిటిని ఏన్నుకోన్నారు. కమిటి ప్రదాన కార్యదర్శిగా జనగామ సత్యనారాయణ ఉపాధ్యాక్షులుగా శ్రీమాన్ సింహాచలం హరికృష్ణ తమ్మళ రాఘవులు శ్రీమాన్ సింహాచలం జగన్మోహన్ స్వామి జనగామ రంజిత్ కుమార్ కోశాధికారిగా సింహాచలం మురళి మేహన స్వామి ప్రచార కార్యదర్శి గా తమ్మళ అకిల్ కార్యవర్గ సభ్యులుగా సింహాచలం రమేష్ సింహాచలం నరేందర్ సింహాచలం శ్రవణ్ సింహాచలం హరిణ్ సింహాచలం శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అర్చక కమిటీ అధ్యక్షుడు ప్రభాకరచార్యులు మాట్లాడుతూ అనువంశిక అర్చకుల సంక్షేమం కోసం పాటుపడుతానని అనువంశిక అర్చకుల హక్కులసాదనకు సమిష్టిగా ముందుకు సాగుతామని అన్నారు



## సంక్షేమం అభివృద్ధి రెండు కండ్లుగా కాంగ్రెస్ ముందుకు

ఎల్కతుర్తి మార్చి 16 జన సముద్రం (న్యూస్,) సంక్షేమం అభివృద్ధి రెండు కండ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్ అన్నారు. ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో 2.5 లక్షలతో నూతనంగా నిర్మించ తలపెట్టిన పైప్ లైన్ పనులకు స్థానిక నాయకులతో కలిసి మహేందర్ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి చేస్తున్నారన్నారు. దాన్లో భాగంగానే తిమ్మాపూర్ గ్రామంలో నీటి ఎద్దడిని నివారించేందుకు స్థానిక నాయకులు పైప్ లైన్ కోరగానే 2.5 లక్షల రూపాయలు మంజూరు చేయించారని తెలిపారు. త్వరతిగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క భాస్కర్, నాయకులు వెల్తూరి లింగయ్య,బండి చంద్రమౌళి, గూడెం లింగయ్య, కోమల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కుమారస్వామి, కొలుగురి రమేష్, గూడెం వినయ్, నడిగోటి క్రాంతి, తాళ్లపల్లి రంజిత్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కార్డు లేకుంటే బ్రతుకు తెరువు భారమవుతోంది

**ప్రస్తుత సమాజంలో ప్రజలకు ఏమి**

**కావాలన్నా ఆధార్ కార్డు ఉంటేనే ఏ పనైనా జరుగుతోంది**

**కోట్లాదిమంది ప్రజలకు ఆధార్ కార్డు ఉన్నప్పటికీ**

**ఇంకా ఆధార్ కార్డు లేని వాళ్ళు వేల సంఖ్యలోనే ఉన్నారు**

జన సముద్రం మార్చి 16 జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు లభించాలంటే ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. ఆధార్ కార్డు లేని వారు రేషన్ కార్డు గ్యాస్ కనెక్షన్ ఇతర అత్యవస రాలైన ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నారు. ఇది ఇలా ఉండగా ఆర్థికంగా పూర్తిగా వెనుకబడిన పేదవారు రెక్కాడితే గాని కడుపు నింపుకోలేని బడుగులు ఇప్పటికీ ఉన్నారు. ఇలాంటి వారికి ఆధార్ కార్డు లేక రేషన్ కార్డు లభించక ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమ వరకు రాక పలు ఇబ్బందులు పడుతున్నారు. అమాయకులైన కొంతమంది ప్రజలు. జనన ధ్రువీకరణ పత్రాలు. స్కూల్ స ర్టిఫికెట్లు ,3%జ% మొదలగు ధ్రువీకరణ పత్రాలు లేనివారు ఆధార్ కొరకు దరఖాస్తులు పెట్టుకున్న ప్రభుత్వ నిబంధనల కారణంగా ఇప్పటికీ ఆధార్ కార్డు లేక రేషన్ కార్డులు అందక, సంక్షేమ పథకాలు పొందలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజాపాలన సదస్సులలో కూడా ఆధార్, రేషన్ కార్డు కొరకు గత డిసెంబర్ నెలలో దరఖాస్తులు కూడా పెట్టు కొని ఆ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. సుమారు 10 ఏళ్లుగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ లేక కుటుంబ సభ్యుల సంఖ్య పెరిగి పోవడం వల్ల వారికి నూతన రేషన్, ఆధార్ కార్డులు అందక విద్య, వైద్య సంబంధ విషయాల లో ప్రభుత్వ సహాయం అందక ఇబ్బందులు పడుతున్న సంఘటనలు ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. ఈ విషయాలలో ప్రభుత్వాలు వెంటనే స్పందించి నిజమైన పౌరులకు ఆధార్ మరియు రేషన్ కార్డులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.



## పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు CDPO హైమవతి గారు

తొర్రూర్ డివిజన్ జన సముద్రం న్యూస్ తొర్రూర్ మండలం అమ్మాపురం గ్రామములో ICDS వాళ్ళు నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమములో CDPO హైమవతి గారు మాటలాడుతూ గర్భిణిలు , బాలింతలు ఇక్కడ అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు మరియు దానిలో బాగము గా పిల్లలకు అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండరల్ స్పెషలిస్ట్ నలమాస అరుణ గారు "బేటి బచావో" "బేటి పడావో"అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. మరియు సుకన్య సమృద్ధి యోజన గురించి కూడా వివరించదము జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సభ్యులు కవిత, పద్మ,అలివేలు, సరోజినీ, 30 మంది మహిళలు మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ సంధ్యారాణి,రాకేష్ లు పాల్గొన్నారు.



## ఢీ న్యూస్ అధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

జనసముద్రం న్యూస్ మార్చి 16: డిండి ప్రతినిధి:- మండుతున్న ఎండలని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చాలనే ఉద్దేశంతో నల్లగొండ జిల్లా డిండి మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామంలో డీ న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో నూతనంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ చలివేంద్రాన్ని స్థానిక రిటైర్డ్ ఉపాధ్యాయులు అడపాల జంగారెడ్డి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నీటిని ప్రతీఒక్కరు సాధ్వినియోగ పరుచుకోవాలని, సమస్త జీవకోటికి నీరే ప్రాణాధారం అని అన్నారు.ఈ సందర్భంగా డీ న్యూస్ ఛానల్ యాజమాన్యాన్ని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్ రెడ్డి,తిరుపతి రెడ్డి,తూము సుమిత్ రెడ్డి,ముత్యాల శశిధర్ రెడ్డి,డాక్టర్ రాధా కృష్ణ మూర్తి,కావేటి ప్రసాద్ ఎస్వీఎస్ఎం,మీసాలా రామచంద్రయ్య,గోరటి అంజయ్య, ముడి ఆంజనేయులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం న్యూస్ ఇంచార్జ్

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టు కు నిరసనగా**

**మాజీ మంత్రి వనమా ఆధ్వర్యంలో కొత్తగూడెం లో భారీ నిరసన**

**అరెస్టులతో కెసిఆర్ కుటుంబాన్ని భయపెట్టలేరు : మాజీ మంత్రి వనమా**

**ఎమ్మెల్సీ కవితకు బిఆర్ఎస్ పార్టీ, నాయకులు,**

**కార్యకర్తలు అండగా ఉంటాం : మాజీ మంత్రి వనమా**

**రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో**

**బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుంది : మాజీ మంత్రి వనమా**

**కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో కేంద్ర బిజెపి ప్రభుత్వం వ్యతిరేకంగా**

**నినాదాలు చేసి నిరసన వ్యక్తిత్వం చేసిన**

**బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు**

ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా నాయకులు కోనేరు సత్యనారాయణ, చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, లక్ష్మీదేవి పల్లి ఎంపీపీ బుక్య సోనా, కో ఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, ఎంపీటీసీ కొల్లు పద్మ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు అనుదీప్, మాజీ గ్రంథాలయ కమిటీ సభ్యులు మోరే భాస్కర్, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్ లు, సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ (సంపు), బిఆర్ఎస్ పార్టీ నాయకులు యూసుఫ్, నవతన్, క్లాసిక్ దుర్గ, రతన్ నాయక్, మోతి, తొగర రాజశేఖర్, రాజేంద్రప్రసాద్, దుర్గేష్, హుస్సేన్, దూడల కిరణ్, జానీ, సింధు, గౌస్, మజీద్, రాజేందర్, పెయింటర్ రాజేష్, హమీద్, హైమద్, పిల్లి కుమార్, తలుగు అశోక్, చుంచుపల్లి మండల యూత్ అధ్యక్షులు కన్నీ, పూర్ణ, బాచి, అరుణ్, కరాటే శీను, శివ, నరేందర్, శీను, నున్నా వెంకన్న, శీను, లాలు, శంకర్, కొయ్యాడ శీను, శ్రీకాంత్, లంబడి శీను, నగేష్, బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, మండల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా నాయకులు శ్యామ్ గౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నెమరగోముల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.16,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాఘవపురం మాజీ ఎంపిటిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్టోళ్ల శ్యామ్ గౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నెమరగోముల గ్రామ శాఖ అధ్యక్షుడు ఆముదాల శ్రీకాంత్ గౌడ్, యూత్ నాయకులు ఏనుగుల ఆకాష్,బోమ్మయిపల్లి రాజు యాదవ్.

# లోకసభ ఎన్నికలకు ముందు రాజకీయ కక్షతోనే అరెస్టు

**కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ సంస్థలను**

**జేబు సంస్థలుగా వాడుకుంటున్న మోడీ ప్రభుత్వం**

**శుక్రవారం రాత్రి ఒక ఆడబిడ్డ అరెస్ట్**

**ఇది ఖచ్చితంగా తెలంగాణపై దండయాత్ర**

**-బీజేపీ నీచ రాజకీయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. తిరగబడతరు**

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు**

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చిబీ16

బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత అరెస్టు అక్రమమని, సుప్రీం కోర్టులో కేసు పెండింగులో ఉండగా ఈ డీ సోదాలపేరుతో అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా దేవరకొండ పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ సంస్థలను జేబు సంస్థలుగా వాడుకుంటున్న మోడీ ప్రభుత్వం అని ఆయన అన్నారు.రాజకీయ సీరియల్ తలపించేలా ఇన్నిరోజులు విచారణ పేరుతో అయోమయానికి గురిచేసిన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడీ తీరా లోకసభ ఎన్నికలకు



ముందు అకారణంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం రాజకీయ కక్షలకోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేయడమేనని ఆయన దుయ్యబట్టారు.ఇది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమేనన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రగతి పథంలో ముందుకుపోయిన రాష్ట్రాన్ని చెల్లా చెదురు చేసి తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు బీజేపీ జాతీయ నేతలు పన్నిన రాజకీయ కుట్రలో భాగమేనన్నారు.రాజకీయ కుయుక్తులతో తెలంగాణ సాధకుడు కేసీఆర్ మనోధైర్యాన్ని ఇంచుక మందం కూడా కదిలించలేరని, ఇటువంటి ఎన్నో ఆటుపోట్లను చూసిన ఉక్కుగుండె కేసీఆర్ ది అన్నారు.ఇటువంటి చర్యలకు బెదిరేదిలేదనీ, ఎమ్మెల్సీ కవితకు యావత్ తెలంగాణ సమాజం అండగా నిలుస్తుందని స్పష్టం చేసారు.ఈ వ్యవహారం పై చట్టసభల్లోన్యాయస్థానాల్లో పోరాడుతామన్నారు. కవిత గారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు వెలుగురి వల్లపు రెడ్డి,రాజినేని వెంకటేశ్వర రావు,రమావత్ దస్రు నాయక్, పి ఎ సి ఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు,గాజుల ఆంజనేయులు,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,ముక్కమల్ల బాలయ్య,మాధవరం జనార్ధన్ రావు,మునగాల అంజి రెడ్డి,తోటకురి పరమేష్,అరేకంటి రాములు,పల్స వెంకటయ్య,వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ,రమావత్ తూలిసిరాం,రమావత్ రమేష్,రాఘవ చారి,ఎర్ర యాదగిరి,రమావత్ నర్సింహా,సిరాసనవడా శ్రీను,గెలమోని శ్రీను,గొర్ల శ్రీనివాస్ యాదవ్,రంగా రెడ్డి,జయప్రకాష్ నారాయణ,మహమ్మద్ రైస్,సత్తార్, జనీబాబా ,వాడిత్య బాలు, బాబా,గొడుగు వెంకటయ్య, శ్రీను,పల్స్ కటం గౌడ్,చెల్లమల్ల విజయ్, బొడ్డుపల్లి మహేందర్,పాత్లవత్ లక్ష్మణ్, పొట్ట మధు,,ఎర్ర విజయ్, నాగరాజు, జమిర్,రవి,గుండాల వెంకట్, కదరీ మల్లేష్,వెంగల్ రావు,సంజీవ,చంద్రమౌళి, హరికృష్ణ,ఎండి రషీద్, ఐలేష్ చారి,జంతుక రేనయ్య,రామస్వామి వెంకటేష్, దిప్ల,రూప్ల, నజీర్, ప్రవీణ్ ,శ్రీను, తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ శ్రేణులు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.16,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి టౌన్ ప్రిన్స్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం అక్రమంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుపై నిరసన కార్యక్రమములో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్తు చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,భువనగిరి జెడ్పీటీసీ బీరు మల్లయ్య, భువనగిరి, బీబీ నగర్,వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, రాచమల్ల శ్రీనివాసులు,తుమ్మల వెంకటరెడ్డి,మండల ప్రధానకార్యదర్శులు చింతల సుదర్శన్ రెడ్డి,నీల ఓంప్రకాష్,రత్నయ్య,మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, వలిగొండ, భువనగిరి మాజీ జెడ్పీటీసీలు మొగ్గుళ్ళ శ్రీనివాస్,సందెల సుధాకర్, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు,నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,కోత్తం లింగయ్య గౌడ్, ఎర్ర శేఖర్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు మరియు భువనగిరి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ బోరు పక్కనే బోర్ వేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

జన సముద్రం న్యూస్ మునగాల మార్చి 16

మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో ప్రభుత్వ స్కూల్ లో ఉన్న బోరింగ్ పక్కనే మరో వ్యక్తి బోర్ వేసిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామ ప్రజలు అధికారులు ఎంత చెప్పినా వినకుండా తన ఇష్టానుసారంగా బోరు వేయడం సరికాదని గ్రామ ప్రజలు యువకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్వేతకు ప్రహరీ గోడ పక్కన వేసిన బోర్ ను వెంటనే సీజ్ చేయాలని గ్రామ ప్రజలు యువకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గ్రామంలో నీటి ఎద్దడి ఉన్నప్పటికీ ప్రభుత్వ బోరు పక్కన బోరు వేయటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు ఎటువంటి అనుమతి లేకుండా బోరు వేయడం సరికాదని అన్నారు. వెంటనే బోర్ వేసిన వ్యక్తిపై చర్యలు తీసుకొని బోర్ను సీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి దుర్గయ్య, పడిశాల లచ్చయ్య, వెంకులు, ఉపేందర్ ,శ్రీకాంత్, నాగరాజు, గురవయ్య, సురేష్, స్వామి, సింహాద్రి, వినయ్, సందీప్, అంజి తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు సర్వం సిద్ధం

చిట్వేలి జనసముద్రం మార్చి 16అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం విద్యార్థులు ఒత్తిడిని జయించి ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష రాయాలని అందుకు తగ్గ ఏర్పాట్లు పరీక్ష సెంటర్లలో ఏర్పాటు చేశామని మండల విద్యాశాఖ అధికారులు కోదండ నాయుడు, ఈశ్వరయ్య తెలియజేశారూ మండలంలో మూడు సెంటర్లు లో పరీక్షలు జరుగుతాయని చిట్వేలలోని ఏ సెంటర్లో 251 మంది బి సెంటర్లో 241మంది వెంకటరాజు పల్లి లో 200 మంది పరీక్షలు రాయడం జరుగుతుంది వారికి త్రాగునీటి వసంతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని సోమవారం నుండి పరీక్షల ప్రారంభమవుతాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది



## చిట్వేలి లో వైసీపీ ఉషారు టిడిపి బేజారు

చిట్వేలి జనసముద్రం మార్చి 16 అన్నమయ్య జిల్లా చిట్వేలిమండలం రాష్ట్ర రాజకీయాల్లో వైపు అతివేగంగా మారుతూ ఉంటే కోడూరు నియోజకవర్గపు రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతూ ఉత్కంఠన రేఖిస్తున్నాయి అనుభవానికి నిజాయితీకి తిలోదకాలుస్తూ రాస్తా తెలుగుదేశం పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు కార్యకర్తలను తీవ్ర నైరేషన్లో నెట్ అయి 15 సంవత్సరాల నుండి పార్టీకి కష్టపడి అనేకమంది సీనియర్ నాయకులు కూడా నేడు పార్టీ వారికి విలువ ఇవ్వకపోవడం బాధాకరమని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు తెలుగుదేశం పార్టీలో డబ్బు ఎవరి దగ్గర ఉంటే వారిదే రాజకీయం అన్న రీతిలో ఉండడంతో నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతుంది నిన్న మొన్నటి వరకు ఏ పార్టీలో ఉంటారు ఎక్కడ ఉంటారో తెలియని నాయకులు నేడు పార్టీ ఇంచార్జ్ చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ అంతా మా మాట మీదనే జరుగుతుందన్న రీతిలో వ్యవహరిస్తుండడం నిజమైన తెలుగుదేశం పార్టీ అభిమాన కార్యకర్తలను తీవ్రంగా వేధిస్తుంది వైసీపీ పార్టీ ఉరకలు వేస్తూ ప్రచార హోరులో దూసుకుపోతుంది నాలుగు సార్లు వరుసగా ఎమ్మెల్యేగా ఎంపికైన కొరముట్ల శ్రీనివాసులు పార్టీ అధిష్టాన వర్గం తిరిగి కేటాయించడంతో ఆయన సుడిగాలి పర్యటన చేస్తూ సీనియర్ మండల నాయకులు కలుపుకొని పోతూ మరోసారి కోడూరులో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయడానికి అన్ని రకాల రంగులు ఆయన చేస్తూ మండల సీనియర్ నాయకులైన పంజాబ్ సుకుమార్ రెడ్డి బాబుల్ రెడ్డి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చెవ్వు శ్రీనివాస్ రెడ్డి ఎల్ వి మోహన్ రెడ్డి సాయి కిషోర్ రెడ్డి అజయ్ రెడ్డి అందరిని సమన్వయం పరుచుకుంటూ తిరిగి పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని కార్యకర్తలకు ఉద్బోధిస్తూ ముందుకు వెళుతుండడం జనసేన పార్టీ కార్యకర్తలు ఎవరికి సపోర్ట్ చేయాలో అర్థం కాని అయితలేదు పవన్ కళ్యాణ్ ఆదేశించిన మాట ప్రకారమే నడుచుకుంటాము

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన...ఎమ్మెల్యే కొడాలి నాని, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్

**వేలాదిగా పాల్గొన్న నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు....ప్రజానీకం**

**నూటికి నూరు శాతం ఎంపీగా సింహాద్రి**

**చంద్రశేఖర్.... ఎమ్మెల్యేగా నేను గెలిచి తీరుతాం**

**పార్టీ నాయకులు ,కార్యకర్తలు, ప్రజల ఆశీస్సులు, పైన**

**ఉన్న భగవంతుడు దీవెనలు మాపై ఉండాలని చేతులెత్తి ప్రార్థిస్తున్నా**

**వైసీపీ నాయకులతో కలిసి**

**పనిచేయడం సంతోషకరం.... సింహాద్రి చంద్రశేఖర్**

**మోసం చేయకుండా, ప్రజల**

**కోసం నిజాయితీగా పనిచేస్తానని మాట ఇస్తున్నా**

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.మార్చ్.16. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులో గుడివాడ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. తొలుత ఎమ్మెల్యే కొడాలి నాని, మచిలీపట్నం పార్లమెంట్ వైసిపి ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్, ప్రారంభోత్సవ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సోదరుడు కొడాలి చిన్ని, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ తో కలిసి, వేలాదిగా పాల్గొన్న పార్టీ శ్రేణుల జయ జయ ధ్వానాల మధ్య, ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం మత సాంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే నాని, చంద్రశేఖర్ ను మైనార్టీ పెద్దలు సత్కరించగా, నూతన కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన సర్వమత ప్రార్థనల్లో ఇరువురు నాయకులు పాల్గొని, మత పెద్దలు, వేద పండితులు, దైవ సేవకుల వద్ద ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ప్రాంగణంలోని గదుల్లో ఎమ్మెల్యే నాని, సింహాద్రి చంద్రశేఖర్ వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూవైసీపీ గెలుపుకు ఎన్నికల కార్యాలయం నుండి పనిచేస్తామన్నారు.మంచి వ్యక్తి, సేవా తత్పరుడు అయినా సింహాద్రి చంద్రశేఖర్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడంసంతోషకరమన్నారు.దేవుడు దీవెనలు, ప్రజల ఆశీస్సులతో నూటికి నూరు శాతం ఎంపీగా సింహాద్రి చంద్రశేఖర్, ఎమ్మెల్యేగా నేను గెలిచి తీరతామని కొడాలి నాని పేర్కొన్నారు.జగన్ పాలనకు ఐదేళ్లు పూర్తయ్యాయన్నారు.సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రాన్ని, జిల్లా సీఎం జగన్ ఎంతో ముందుకు తీసుకెళ్లారని ఎమ్మెల్యే నాని కొనియాడారు.గత ప్రభుత్వాలు శంకుస్థాపనలకే పరిమితమైన పోర్టును పూర్తి చేసామని, జిల్లాకు మెడికల్ కాలేజీ తీసుకు వచ్చామని ఆయన తెలియచేశారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం చేసిన మేలు, మంచిని చెబుతూ..... రాబోయే రోజుల్లో చేయబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామన్నారు.పార్టీ నాయకులు ,కార్యకర్తలు, ప్రజల ఆశీస్సులు, పైన ఉన్న భగవంతుడు దీవెనలు మాపై ఉండాలని చేతులెత్తి ప్రార్థిస్తునన్నారు. ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలోని వైసీపీ నాయకులందరితో కలిసి పని చేస్తానన్నారు.కొడాలి నానితో కలిసి పని చేయడం ఎంతో సంతోషంగా ఉందని చంద్రశేఖర్ పేర్కొన్నారు.ప్రజలను మోసం చేయకుండా, ప్రజల కోసం నిజాయితీగా పనిచేస్తానని హృదయపూర్వకంగా చెబుతున్నానని ఆయన పేర్కొన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులందరూ, సీఎం జగన్ కోసం, మా కోసం ప్రార్థించాలని చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. కార్యాలయా



ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ వైసీపీ అధ్యక్షులు గొర్ల శ్రీను,వైసిపి జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగు మాల కాళీ,జడ్పిటిసిలు గొల్ల రామకృష్ణ, ఎంపీపీ గద్దె పుష్ప రాణి,కందుల దుర్గా కుమారి,మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, ఎంపీపీ పేయ్యల ఆదాం,వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, రాష్ట్ర యూత్ కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం, నియోజకవర్గ ప్రజలను వైసీపీ నాయకులు జోగా సూర్య ప్రకాష రావు, పాలేటి చంటి, సింగిరెడ్డి గగరిన్, గంట శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, మొండ్రు వెంకటేశ్వరరావు, పూడి సుధాకర్, కోంకితల ఆంజనేయ ప్రసాద్, చుండూరి శేఖర్, చిగురుపాటి విక్టర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, అలీ బేగ్,ఎండి యాకూబ్, వెంపటి సైమన్,కంటిపూడి రవికుమార్, కట్టా రాంబాబు, తోటా ప్రసాద్, అల్లం రామ్మోహన్రావు, కోటప్రోలు నాగు, డొక్కు రాంబాబు, వంగలపూడి కనక బాబు, లోయ రాజేష్, దోమ రఘు, రమణకుమార్, వీరిశెట్టి నరసింహారావు,ఆవుల నరేంద్ర, వల్లూరిపల్లి సుధాకర్, మురళి, నైనవరపు శేషుబాబు, పంచకర్ల వెంకట్, పార్టీ సల్మాన్ రాజు, అగస్త్య రాజు కృష్ణమోహన్, గుదే రవి, కలపాల కిరణ్, కుంభం నాగమణి,పిఎసిఎస్ అధ్యక్షుడు దుగ్గిరాల శేషుబాబు, చుక్క నాగలక్ష్మి, గుడివాడ వైస్ ఎంపీపీ బట్టు నాగమల్లేశ్వరి, జోగా నాగేశ్వరరావు, రజాక్ భాష, షేక్ ఫజల్, మహమ్మద్ ఖాసిం అబు, సర్దార్ బేక్, ఊడేద్ల ఉమా, పిఎసిఎస్ అధ్యక్షుడు ఇమ్మడి అశోక్, బొజ్జగాని కోటమ్మ, కందుల నాగరాజు,డాక్టర్ బండారు శ్యాం కుమార్, చిన నారాయణరెడ్డి, మాల కొండారెడ్డి, తోట సాయికుమార్, అడపా పండు, రాలీ నాగరాజు, పుల్లేటికుర్తి కృష్ణ,మామిళ్ళ ఎలీషా,సురేఖ తాళ్లూరి ప్రశాంత్,కొండపల్లి కుమార్ రెడ్డి, తోట రాజేష్, పొట్లూరి మురళీధర్, మచ్చ పద్మ,సరేల్లనాగేశ్వరరావు, జ్యోతుల మణికంఠ, జూనియర్ జమదగ్ని, పుల్లేటికుర్తి వినయ్, కాకొల్లు ప్రసాద్, క్రేన్ బాబి, మాతంగి మమ్మీ, ఇమ్మడి నరసింహారావు, మహమ్మద్ జహీరుద్దీన్, ఖాదర్ బేగ్, నవభారత్ గఫార్ , కంచర్ల జగన్,తమ్మినేని రోమేశ్వర రావు,తిదుడ్డు చిన్నా, కొల్లిపర సాయి సుబ్రహ్మణ్యం, వడ్లాని సుధాకర్, రవి స్వీట్స్ మోహన్, చింతాడ నాగూర్, మామిళ్ళ రాజేష్, వైసీపీ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పవన్, గంట సురేష్, డాక్టర్ ఆర్కే, దారం నరసింహారావు, సింహాద్రి రాంబాబు, అల్లం సూర్యప్రభ, కొర్నిపాటి గణపతి, దారం కాంచన కుమారి, జ్యోతుల సత్యవేణి, వెంపల అప్పారావు,గుడివాడ నియోజకవర్గ పరిధిలోని గుడివాడ టౌన్, అరేయ్ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు అభిమానులు , సచివాలయ కన్వీనర్ లు , గృహ సారథులు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, పాల్గొన్నారు.



## ఎన్నికల కోడ్ పర్యవేక్షణలో మండల అధికారులు

చిట్వేలి జనసముద్రం మార్చి 16 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం శనివారం మూడు గంటలకు ఎన్నికల కోడ్ ప్రకటన వెలుబడినది చిట్వేలి మండల కార్యాలయాలలోని రాజకీయ నాయకులు ఫ్లెక్సీలను ఎండియు వాహనాల మీద ఉన్న చిత్రాలకు పూర్తిగా మూసి వేయించడం జరిగింది మండల ఎంపీడీవో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడంలో నిక్కచ్చిగా వ్యవహరిస్తామని ఈరోజు ప్రభుత్వ కార్యాలయాలలో ఎక్కడైనా రాజకీయ నాయకులు ఫ్లెక్సీలు ఫోటోలో ఉన్నట్లయితే వాటి తొలగించడం జరిగిందని రేపటినుండి బహిరంగ ప్రదేశాలలో ఫ్లెక్సీ లు తొలగింపు ప్రక్రియను వేగవంతం చేస్తామని ఆయన తెలియజేశారు రాజకీయ పార్టీలు ప్రజలు పూర్తిగా తమకు సహకరించాలని ఎన్నికలు నిష్పక్షపాత వాతావరణంలో ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకునే విధంగా తమ కృషి చేయడం జరుగుతుందని అందుకు అన్ని మండల శాఖ అధికారులను సమన్వయం చేసుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేయడం జరిగింది ప్రత్యక్షంగానే ఎంపీడీవో దగ్గర ఉండి బ్యానర్ల తొలగింపును వేగవంతం చేశారు




## పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమము

జనసముద్రం న్యూస్, కోయ్యాలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, మార్చి 16,ఈరోజు పోషన్ పక్వాడ్ కార్యక్రమం ఆరోగ్య పరీక్ష శిబిరాలు ,పిహెచ్సి/యుహెచ్సి/ సిజిసి, లెవెల్ లో ఆరోగ్య క్యాంపులు నిర్వహించి గర్భవతులు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ప్రాజెక్ట్ అధికారి బ్యూలా, సూపర్వైజర్ కే.లక్ష్మకుమారి, అంగన్వాడి కార్యకర్తలుకోడ్ నెంబర్ 58 వరలక్ష్మి , కోడ్ నెంబర్ 79 శాంతి కోడ్ నెంబర్ 80 దుర్గాదేవి , మరియు డాక్టర్ సల్మాన్ ఖాన్ , ఏఎన్ఎం మంగ, ఆశావర్కర్స్ సుజాత , సునీత మరియు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

## గుడివాడ టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో టిడిపి బీసీ సెల్ సమావేశం - పాల్గొన్న టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి వెనిగండ్ల రాము- బీసీ సెల్ నాయకులు





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.మార్చ్.16. బీసీ డిక్లరేషన్ పై సమావేశంలో చర్చించిన నాయకులు. బీసీ డిక్లరేషన్ ప్రయోజనాలను ప్రజలకు చేరువ చేయాలంటూ తీర్మానించిన నాయకులుజిల్లా బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి పాయింట్స్బీసీ డిక్లరేషన్ ప్రజల్లోకి తీసుకువెళ్లాలి.ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని బీసీ సోదరులకు వివరించాలి. దుర్మార్గుడు రాక్షసుడైన జగన్ అధికారం కోసం ఏమైనా చేస్తాడు.ప్రస్తుతం రాష్ట్రానికి జీవనమరణ సమస్య ప్రతి బీసీ సోదరుడు టిడిపి జనసేన బిజెపి కూటమికి మద్దతుగా నిలవాలి. వెనిగండ్ల రాము పాయింట్స్ బీసీల డిక్లరేషన్ దేశంలోనే చరిత్రాత్మకం. డిక్లరేషన్ అమల్లోకి వస్తే బడుగుల జీవితాలు సమూలంగా మారిపోతాయి. చేతివృత్తిదారులకు, కులవృత్తిదారులకు ఎంతో ప్రోత్సాహం లభిస్తుంది. బీసీ డిక్లరేషన్ ద్వారా గుడివాడ నియోజకవర్గానికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. నాడు నేడు ఏనాటికైనా బడుగులకు గొడుగు వంటిది తెలుగుదేశం పార్టీనే. సీఎం జగన్ రెడ్డి చెబుతున్న కల్లబొల్లి మాటలు నమ్మే పరిస్థితిలో బీసీ సోదరులు లేరు. బీసీల మద్దతుతో టిడిపి జనసేన బిజెపి సంకీర్ణ కూటమి గెలుపు ఖాయం. మనమందరం ఐక్యంగా నిలిచి కష్టపడితే రాష్ట్ర ప్రజలకు మంచి జరుగుతుంది. టిడిపి బిసి సెల్ జిల్లాఅధ్యక్షుడు నేరుసు కాశీ పాయింట్స్ బీసీ యువత దెబ్బకు, సీఎం జగన్ రెడ్డి ఇడుపులపాయకు వెళ్లడం ఖాయం. కృష్ణా జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన పర్యటిస్తూ బీసీ డిక్లరేషన్ ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తాం. ప్రత్యేక బృందాలుగా త్వరలో జిల్లా పర్యటనలు చేపడుతాం. కృష్ణాజిల్లాలో బీసీల సత్తా ఏంటో ప్రభుత్వానికి చూపిస్తాం. బీసీ సెల్ సమావేశంలో గుడివాడ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు అంగడాల శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు, కృష్ణాజిల్లాపార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాసు, కృష్ణ జిల్లా బీసీ నాయకులు బచ్చుల బోసు బాబు, నందివాడ మండల పార్టీ అధ్యక్షులు సన్యాసిరావు,మాజీ కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు,గుడివాడ నియోజకవర్గ యువత అధ్యక్షులు గోవాడ శివ , నున్న పృథివి తేజ్,జిల్లా నాయకులు సొంటి నాగేశ్వరావు,రజిక కన్వీనర్ కోడూరు ప్రభు, కళింగ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ , టిడిపి బీసీ సెల్ నాయకులు అంగడాల వీర్రాజు, గోపి, సొంటి రామకృష్ణ. పాలగాని కిషయ్య. తుమ్మలపల్లి సర్పంచి రాధాకృష్ణ. టౌన్ మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి. టౌన్ సెక్రెటరీ.. గొర్ల శ్రీలక్ష్మి. రామదేని వేణుబాబు.మజ్జాడ నాగరాజు. పాండు. రెడ్డి షణ్ముఖం. యార్లగడ్డ ప్రసాదరావు. లోయ విజయ్. దేవాది నాగేశ్వరావు. వంగపండు ఆదినారాయణ. గోపాలకృష్ణ. దేవేంద్రుడు.వంశి. సూరిబాబు. రాజు. పెద్ద సంఖ్యలో బీసీ సంఘీయులు పాల్గొన్నారు.

## మల్లవల్లి పారిశ్రామికవాడ భూములతో వైసీపీ ప్రభుత్వం వ్యాపారం చేస్తోంది



జనసముద్రం న్యూస్ గన్నవరం ప్రతినిధి. మార్చ్.16. గన్నవరం నియోజకవర్గం పరిధి మల్లవల్లి పారిశ్రామికవాడలోని భూములతో వైసీపీ ప్రభుత్వం వ్యాపారం చేస్తోందని ఆరోపించారు నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు గారు. మల్లవల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ ప్రతినిధుల ఆహ్వానం మేరకు యార్లగడ్డ గారు శనివారం మల్లవల్లి పారిశ్రామికవాడను సందర్శించి అక్కడి సమస్యలు తెలుసుకున్నారు. గత ప్రభుత్వం పారిశ్రామిక యూనిట్లు నెలకొల్పేందుకు రూ.16 లక్షలకు ఎకరా భూమి కేటాయించిందని దీంతో అశోక్ లేలాండ్, మోహన్ స్పిన్‌టెక్ తోపాటు ఫుడ్ పార్కులో వివిధ యూనిట్లు ఏర్పాటైనట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. కాగా.. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎకరా భూమి ధర 89.5 లక్షలకు పెంచి ఆ మేరకు చెల్లింపులు చేయకుంటే పరిశ్రమలకు భూకేటాయింపులు రద్దు చేస్తామంటూ నోటీసులు జారీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అప్పటికే నిర్మాణాలు చేపట్టిన కంపెనీలు పెంచిన ధరల ప్రకారం చెల్లింపులు చేపట్టగా మిగతా కంపెనీల వారు అంత ధర చెల్లించలేక రద్దుకు దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. అప్పటి నుంచి ఇక్కడి పారిశ్రామిక వాడలో కొత్త యూనిట్లు ఏర్పాటు కాలేదని, జగన్ ప్రభుత్వ వేధింపులతో ఇక్కడ పరిశ్రమలు సైతం నిర్వహించే పరిస్థితి లేదని యార్లగడ్డ గారితో వారు వాపోయారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన యార్లగడ్డ వెంకట్రావు గారు రాబోయే టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి సంకీర్ణ ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వైసీపీ చేతగానితనంతో మల్లవల్లి పారిశ్రామికవాడ నుంచి అనేక ఇండస్ట్రీలు తరలిపోయాయని మండిపడ్డారు. దీంతో నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడటమే గాక స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు లేకుండా పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ప్రభుత్వంలో మల్లవల్లి పారిశ్రామికవాడకు పూర్వ వైభవం తెచ్చి మొదటి ఏడాదిలోనే స్థానిక యువతకు 10 వేల ఉద్యోగాలు కల్పిస్తామని, రాబోయే మూడేళ్లలో కొత్త పరిశ్రమలు తెచ్చి 30 వేల ఉద్యోగాలు సృష్టిస్తామని భరోసా ఇచ్చారు.



## జిల్లా పరిషత్ లో పలువురి కి పదోన్నతి

జన సముద్రం న్యూస్,16మార్చి,అనంతపురం.

జిల్లా ప్రజా పరిషత్ పరిధిలో పనిచేస్తున్న ఐదుగురు జూనియర్ అసిస్టెంట్ మరియు టైపిస్టులు కలిపి ఐదుగురికి సీనియర్ అసిస్టెంట్ లుగా పదోన్నతులు కల్పిస్తూ శనివారం ఉదయం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని చైర్ పర్సన్ గారి చాంబర్ నందు ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషద్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారి చేతుల మీదుగా పదోన్నతుల ఉత్తర్వులను (శ్రీ ఇబ్రహీం ఫయాజ్-యం.పి.పి బెలుగుప్ప, శ్రీ జి.శ్రీనివాసులు-జడ్.పి.పి అనంతపురము, శ్రీమతి వి.జి శాంతి-యం.పి.పి వజ్రకరూరు, శ్రీమతి డి.నూజహాన్ బీ-యం.పి.పి సెట్టూరు మరియు శ్రీమతి యం.కె రమాదేవి-యం.పి.పి రొద్దం) అందించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఉద్యోగులు జిల్లా ప్రజా పరిషత్ కు మంచి పేరు తీసుకువచ్చేలా మరింత భాద్యతగా ప్రజలకు సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిణి శ్రీమతి వైఖోం నదియా దేవి గారు, ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ సిబ్బంది మరియు పదోన్నతి పొందిన ఉద్యోగులు పాల్గొన్నారు.




## గోకవరం మండలంలో పోలీసు కవాతు

గోకవరం జనసముద్రం న్యూస్ మార్చి 16 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గోకవరం ఎస్సై కె నాగరాజు ఆధ్వర్యంలో సిఎపిఎఫ్ (సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్) బలగాలతో గోకవరంలోను, పరిసర గ్రామాలలో పోలీసు కవాతును నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా, స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినిగించుకోవచ్చని ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించడానికి పోలీస్ వ్యవస్థ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా,తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చునని, ప్రజలకు పోలీస్ వ్యవస్థ అండగా ఉందనే భరోసా కల్పించడమే ఈ కావాతు యొక్క ముఖ్య ఉద్దేశమని ఎస్సై నాగరాజు తెలిపారు.



## రైతుభరోసా ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండలయువనేత బొండాడవెంకన్న బాబు

(జనసముద్రంన్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గప్రతినిధి) మార్చి 16: ద్వారకాతిరుమలమండలం.తిరుమలంపాలెం. రైతు భరోసా ప్రారంభోత్సవ కార్యక్రమంలో. పాల్గొన్న ద్వార కాతిరుమలమండలం వైసిపియువనేత.బొండాడ వెంకన్నబాబు. మాట్లాడుతూ .సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులకి ఎటువంటి ఇబ్బంది వాటిల్లకుండా అనుక్షణం రైతుల యోగ క్షేమాలకై రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం ఇంచార్జ్ తానేటి వనిత గోపాలపురం నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా వారి ఆదేశాలతో ప్రారంభోత్సవంలో పాల్గొనడం జరిగిందని సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డిని గోపాలపురం నియోజకవర్గం తానేటి వనితమ్మను.రానున్న ఎలక్షన్.లో గెలిపించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క రైతులపై ప్రజలపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో.స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చలికాని. రాజబాబు, ద్వారకాతిరుమల సొసైటీ అధ్యక్షులు గుర్రాల లక్ష్మణ్, డీసీఎంఎస్ డైరెక్టర్ జంగా వెంకట కృష్ణారెడ్డి , జడ్పిటిసి చిగురుపల్లి శామ్యూల్ , స్థానిక సర్పంచ్ పల్లి నిర్మల ప్రసాద్ , ఎంపీటీసీ ఆకుర్తి సత్యనారాయణ ,మండలముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు అన్సారీ భాష , స్థానిక నాయకులు సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం నాయకులతో కలిసి యువనేత వెంకన్నబాబు, ప్రకృతి వ్యవసాయం వారి ఆధ్వర్యంలో రైతులకు డ్రమ్ములను. పంపిణీ చేయడం జరిగింది.



## 29వ వార్డు లో పలు నూతన పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పిన్నెల్లి

జనసముద్రంన్యూస్ మార్చి 16, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. పట్టణంలోని 29వ వార్డులో 86 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన చంద్రవంక హైలెవెల్ బ్రిడ్జి మరియు 2.25 కోట్లు రూపాయలతో వ్యయంతో నిర్మించిన చంద్రవంక వాగు యందు లోలెవెల్ కాజువే మరియు అప్రోచ్ రోడ్డు ను ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోయ్యాలగూడెం మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పరీక్ష కేంద్రాల వివరాలు



జనసముద్రం న్యూస్, కోయ్యాలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ , మార్చి 16,ఏలూరు జిల్లా,కోయ్యాలగూడెం మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు తేదీ18-3- 2024 సోమవారం నుండి ఐదు కేంద్రాల్లో జరుగుతున్నట్లు మండల విద్యాశాఖాధికారి సురేష్ బాబు తెలియజేశారుపరీక్షా కేంద్ర పేర్లు వివరాలు :-. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల - పరింపూడి - 240 మంది విద్యార్థులు ,ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల - కోయ్యాలగూడెం - 211 మంది విద్యార్థులు ,. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - కన్నాపురం 312 మంది విద్యార్థులు ,. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- బయ్యనగూడెం - 350 మంది విద్యార్థులు,. ఆగ్జిలియమ్ ఉన్నత పాఠశాల - గవరవరం - 178 మంది విద్యార్థులు,సోమవారం నుండి ప్రారంభం కానున్న పరీక్షలకు మండలంలోని 1291 మంది విద్యార్థులు ,హాజరవుతుండగా సదరు పరీక్షల నిర్వహణ కోసం ఐదుగురు ఛీఫ్ సూపరింటెండెంట్లను,ఐదుగురు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను ఇద్దరు ఎడిషనల్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ , మరియు 62 మంది ఇన్విజీలేటర్స్, ను జిల్లా విద్యాశాఖాధికారి, ఏలూరు వారు నియమించినారు. సదరు పరీక్షలు తేదీ 30-3-2024, నాటికి ముగియునుండగా ప్రధానమైన పరీక్షలు 27-3 -24నముగియనున్నాయి.అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అవసరమైనటువంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయడమైనది, అని విద్యాశాఖాధికారి జె సురేష్ బాబు తెలియజేశారు.



## గోపాలపురం మండలంలో పలు రోడ్లకు శంకుస్థాపన చేసిన రాష్ట్రమంత్రి మరియు గోపాలపురం ఇంచార్జ్ తానేటి వనిత

(జనసముద్రం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంనియోజకవర్గం ప్రతినిధి) మార్చి 16 : గోపాలపురం మండలంలో రాష్ట్ర మంత్రి మరియు గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్ తానేటి వనిత. సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని వివిధ గ్రామాలను కలుపుతూ వెళ్లే రహదారులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాలను ఆవిష్కరించారు. మొదటిగా గోపాలపురం గ్రామంలో 75. లక్షల రూపాయల అంచనా వ్యయంతో గోపాలపురం నుండి. గుడ్డిగూడెం.పోవు రహదారికి శంకుస్థాపన చేశారు. కోమటిగుంట గ్రామంలో 45.లక్షల రూపాయల అంచనా వ్యయంతో పి.జే. రోడ్డు నుండి కోమటిగుంట వరకు రహదారికి శంకుస్థాపన చేశారు. కరిచర్లగూడెం గ్రామంలో 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో కరిచర్లగూడెం నుండి సంజీవపురం పోవు రహదారికి శంకుస్థాపన చేశారు. పెద్దాపురం గ్రామంలో 56. లక్షల రూపాయల అంచనా వ్యయంతో పెద్దాపురం నుండి బంధపురం వరకు రహదారికి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమాలు అనంతరం భీమోలు గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

జనసముద్రం : మార్చి 16 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )తేదీ: 17-03-2024, ఆదివారం రోజున పెద్దపల్లి టౌన్ -2 సెక్షన్ పరిదిలో గల ఈ క్రింది ప్రదేశాలలో ఉదయం 7.00 గంటల నుండి 10.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును విద్యుత్ లైన్ లకు తాకే చెట్ల కొమ్మలు తొలగించుట కొరకు మరియు విద్యుత్ లైన్లో మరమ్మతుల కారణంగా పెద్దపల్లి లోని బస్ స్టాండ్ ఏరియా, శాంతి నగర్, ఎఫ్ సి ఐ, జి కాలనీ, హనుమాన్ నగర్ లలో విద్యుత్ సరఫరా ఉండదని తెలియజేస్తూ అందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని ఎం.సత్యనారాయణసహాయక డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్/పెద్దపల్లి తెలిపారు.



## దళిత కార్యదర్శి పై ప్రతాపం తగదు

దామరచర్ల మండలం.మార్చి 16.(జనసముద్రం న్యూస్):

దామరచర్ల మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నార్కెట్ పల్లి అద్దంకి రహదారిపై ధర్నా రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు,దళిత నాయకులు ఎంఎస్ పి వనపర్తి ఇన్చార్జ్ మచ్చ ఏడుకొండలు మరియు ఎంఆర్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంధాల శంబయ్య మాట్లాడుతూ దామరచర్ల మండల కేంద్రంలోని దళితుడైన పంచాయతీ కార్యదర్శిని కావాలని కొంతమంది రాజకీయ నాయకులు ట్రాన్స్ ఫర్ చేయించడం కోసం రాజకీయంగా ప్రయత్నించారు,కేవలం వాళ్ల రాజకీయ స్వలాభం కోసం జిల్లాలో మరియు మండలంలో ఎక్కడా కూడా లేనివిధంగా కావాలని ఈ విధంగా చేయటం సిగ్గుచేటని అన్నారు,దళితులపై ఇలాంటి హేయమైన చర్యలను మానుకోవాలని వారు అన్నారు.ఇట్టి కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ఆకారపు గోపాల్,కొమ్ము దాసు,డి.ఎస్.పి మండల అధ్యక్షులు గద్దల సైదులు,ఎంఆర్ పిఎస్ మండల అధ్యక్షులు గద్దల సత్యం,ఎంఆర్ పిఎస్ సీనియర్ నాయకులు రావులపాటి శ్రీనివాస్,వాడపల్లి ఎంఆర్ పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మధు,ఎంఎస్ ఎఫ్ మండల అధ్యక్షులు కోట సంజీవ,మండల ఉపాధ్యక్షులు కోట చంద్రబాబు,మనోజ్,డి.ఎస్.పి మండల నాయకులు గద్దల దేవేందర్,బైరం శ్రీను,పాక గోపి,బైరం సైదులు మరియు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
అదివారం,17 మార్చి,2024

## ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ,మునగాలలో బిఆర్ఎస్ రాస్తారోకో, మునగాల మండల పార్టీ అధ్యక్షుడు: తొగర్ రమేష్

జనసముద్రం న్యూస్ మునగాల మార్చి 16:
మునగాలబీ తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని కెసిఆర్ నీ ఎదుర్కోలేక రాజకీయంగా దెబ్బతీయాలనే కుట్రలో భాగంగా ప్రధాని మోడీ కేంద్ర సంస్థలను తన ఆధీనంలోనే ఉంచుకొని రాజకీయ ప్రత్యార్థులపై దర్యాప్ సంస్థలను అక్రమంగా ఉసిగొలిపి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసు పెట్టి సుప్రీంకోర్టులో కేసు పెండింగ్లో ఉండగా ఈడీ సోదాల పేరుతో అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు.
శనివారం మునగాల లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలునాయకులుర్యాలీ నిర్వహించి రాస్తారోకో నిర్వహించారు,రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం బిఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు, ఈ సందర్భంగా రాస్తారోకోను ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయ సీరియల్ తలపించేలా ఇన్నిరోజులు విచారణ పేరుతో అయోమయానికి గురిచేసిన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడీ, పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఎదురుకోలేక మోడీ కాంగ్రెస్ కుమ్మకు రాజకీయాలు చేసి తెలంగాణను అన్యాయం చేయాలని సంకల్పంతో రాజకీయ చదరంగం లో భాగంగా అరెస్టు చేయటం అక్రమమని అన్నారు,
ఈడి కవితను అరెస్టు చేయమని సుప్రీంకోర్టుకు




అపిడవిట్ ఇచ్చి తీరా లోకసభ ఎన్నికలకు ముందు కేసిఆర్ ను బిఆర్ఎస్ ను రాజకీయంగా దెబ్బతీయాలని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మోడీ చీకటి ఒప్పందంలో భాగంగా అకారణంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం రాజకీయ కక్షల కోసమే, మోడీ ప్రభుత్వం కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేయడమేనని దుయ్యబట్టారు.ఇది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమేనన్నారు.
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రగతి పథంలో ముందుకుపోయిన రాష్ట్రాన్ని చెల్లా చెదురు చేసి తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు బీజేపీ కాంగ్రెస్ నేతలు పన్నిన రాజకీయ కుట్రలో భాగమేనన్నారు.రాజకీయ కుయుక్తులతో తెలంగాణ సాధకుడు కేసీఆర్ మనోధైర్యాన్ని ఎవరు కదిలించలేరని, ఇటువంటి ఎన్నో ఆటుపోట్లను చూసిన ఉక్కుగుండె కేసీఆర్ ది అన్నారు.ఇటువంటి చర్యలకు బెదిరేదిలేదనీ, ఎమ్మెల్సీ కవితకు యావత్ తెలంగాణ సమాజం అండగా నిలుస్తుందని స్పష్టం చేసారు.
ఈ వ్యవహారం పై చట్టసభల్లో న్యాయస్థానాల్లో పోరాడుతామన్నారు.కవిత వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగర్ రమేష్ మునగాల సింగిల్ విండో చైర్మన్ కందిబండ సత్యనారాయణ, పార్టీ మండల కార్యదర్శి ఎలక వెంకటరెడ్డి,ఆకుపాముల తాడ్వాయి సింగిల్ విండో చైర్మన్ లు రామ్ రెడ్డి, టీ సీతారాములు, కోల ఉపేందర్, లక్య నాయక్,వుడుమ్ కృష్ణ, ఏల్పీరామయ్య, గన్నా నర్సింహరావు,యల్ నాగ బాబు, నాగిరెడ్డి,కుప్పి రెడ్డి నవీన్ రెడ్డి, నాగుల్ పాషా, ఎస్కే సైదా, చెన్నారెడ్డి,ఎల్ రాజేష్,గట్టు గురుమూర్తి,వై రవి,వై శ్రీకాంత్,ఎల్ ఈదయ్య, లింగయ్య, బండారు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమ్యూనిటీ అంబేద్కర్ భవనాల నిర్మాణానికి స్థలం కేటాయించాలని తాసిల్దార్ కు వినతిపత్రం,

జనసముద్రం న్యూస్ మునగాల మార్చి 16:
మునగాల మునగాల మండల కేంద్రంలో ఎస్సీలకు సంబంధించిన అంబేద్కర్ భవనం ఎస్సీ కమ్యూనిటీ హాల్ నేషనల్ హైవే విస్తరణలో కోల్పోయిన భవనాలు నిర్మించడానికి సరైన స్థలం లేక నేటికీ ఆ భవన నిర్మాణాలు జరగలేదు అని మునగాల గ్రామానికి చెందిన అంబేద్కర్ సేవా సమితి సభ్యులు శనివారం నాడు మునగాల తాసిల్దార్ కు నేషనల్ హైవే పక్కన ఉన్న విద్యుత్ ఉపకేంద్రం ఎదురుగా ఉన్న పాత ఎమ్మార్వో కార్యాలయం ఖాళీ స్థలం మరియు లిఫ్ట్ ఇరిగేషన్ గోడౌన్ కాళీస్థలాలు నిరుపయోగంగా ఉన్నందున వెంటనే ఆ స్థలాలను ఈ భవన నిర్మాణాలకు కేటాయించాలని మునగాల తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు
ఈ కార్యక్రమంలో ఎల్పి రామయ్య,ఎల్ నాగబాబు,ఎల్



రాజేష్,గట్టు గురుమూర్తి యాతాకుల శ్రీకాంత్,వై రవి,ఎల్ ఈదయ్య,ఎల్ చిన్న,సోంపంగు లింగయ్య, బండారు సుధాకర్,ఎల్ నవీన్, జి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్టోళ్ల శ్యామ్ గౌడ్ జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా
మార్చి.16,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాఘవపురం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్టోళ్ల శ్యామ్ గౌడ్ జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ హాజరై శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బీబీనగర్ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మెన్ గడ్డం బాలకృష్ణ,మాజీ ఎంపిటిసి పంజాల వెంకటేష్ గౌడ్, నాయకులు మహేష్,బద్దం వాసుదేవ రెడ్డి,రాజేందర్ నాయక్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన శాసనసభ్యులు ఎమ్మెల్యే కోరం కనకయ్య

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చ్16
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని రామాలయం గుడి అభివృద్ధి కమిటీ నూతనంగా ఏర్పడిన కమిటీ వారిని ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు సన్మానించడం జరిగింది తదుపరి బయ్యారం,జగ్గు తండ,గురుమేల్ల,వినోధ నగరం గౌరారం గ్రామపంచాయతీ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 1.20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించడంతోపాటుగౌరారం,కంబాలపల్లి, నామలపాడు,నారాయణపురం గ్రామాల సమీపంలో ఉన్నటువంటి వాగులపై నాలుగు చెక్ డ్యాముల నిర్మాణానికి10,42,93000 రూపాయల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేయడం జరిగింది బయ్యారం కొత్తపేట పరిధిలోని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారునికి స్వయంగా ఎమ్మెల్యే గారే వారి ఇండ్లకు వెళ్లి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసినారు వీటితోపాటు రామచంద్రపురం కంబాలపల్లి ఇసుకమేది గ్రామాలకు సంబంధించిన వారికి ఎంపీడీవో ఆఫీస్ లో కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు తదుపరి బయ్యారం



గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ భర్త వీరబోయిన సంపత్ కి యాక్సిడెంట్ అయిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించినారు అదేవిధంగా కొత్తపేట గ్రామపంచాయతీ మాజీవార్డ్ నెంబర్ చల్ల సురేష్ తండ్రి కి ఆరోగ్యం బాగాలేకపోవడంతో వారి ఇంటికి వెళ్లి వారితో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకోవడం జరిగింది అదేవిధంగా బయ్యారంలో కమ్మవారి ఫంక్షన్ హాల్లో బయ్యా సుభద్ర యాకయ్య కుమారుడి వివాహానికి వెళ్లి వధూవరులను ఆశీర్వదించినారు,
తదుపరి బయ్యారంలో బైక్ మెకానిక్ పార్థు అమ్మ స్వర్గస్తులైన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది,
అదేవిధంగా గంధంపల్లి సంబంధించిన నాయిని వెంకట్రావు స్వర్గస్తులైన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని వారికి ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి బయ్యారం ఎంపీటీసీలు తిరుమల శైలజ రెడ్డి తమ్మిశెట్టి కుమారి గట్ల లక్ష్మి గణేష్ వజ్జ భద్రయ్య బానోత్ మోహన్ జి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య ప్రవీణ్ నాయక్ కొండపల్లి లక్ష్మి మండల నాయకులు కంబాల ముసలయ్య వేల్పుల శ్రీనివాస్ తగిరి సత్తి రెడ్డి తిరుమల ప్రభాకర్ రెడ్డి తగిర నిర్మల రెడ్డి నాయిని శ్రీనివాస్ రెడ్డి పెద్దినేని వెంకటేశ్వరరావు తొట్టి కృష్ణ ఆవుల లింగయ్య మేకల ఉప్పలయ్య పగడాల శ్రీను సూరం సుధాకర్ రెడ్డి రేఖ ఉప్పలయ్య భాష మధుకర్ రాజ్ సుమన్ వజ్జ సమ్మయ్య స్వరూప ఎల్లావుల మల్లయ్య శ్రీ శ్రీపతి ఉపేందర్ సాయి రాంబాబు రాజు పుల్లయ్య తమ్మిశెట్టి వెంకటపతి రాజ్,తాసిల్దార్ ,ఎంపీడీవో ,ఇరిగేషన్ అధికారులు,ఫారెస్ట్ అధికారులు,పి ఆర్ ఏ ఈ,సంబంధిత అధికారులు ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్లు మంజూరు చేయాలని మంత్రి ఉత్తమ్ కు వినతి వైస్ ఎంపీపీ కోలిశెట్టి బుచ్చి పాపయ్య

జనసముద్రం న్యూస్ మునగాల మార్చి 16
మండలంలో మునగాల నుండి తాడ్వాయి వయా మొద్దులచెరువు వరకు సుమారు 3 కోట్లు వరకూ బిటి రోడ్లు మంజూరు చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి సచివాలయంలో మండల వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ ఎమ్మెల్యే యన్ పద్మావతి రెడ్డి సహకారంతో రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి,బిటి రోడ్లు ఎస్టిమేషన్ కాపీని చీఫ్ సెక్రటరీ పంపించారని తెలిపారు.



## తెలుగు వారి కోసం పోరాడిన మహాపురుషుడు

**-బాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు**
**-నేడు అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 123 వ జయంతి**
**-ఆ ధన్యజీవి స్మృతికి నివాళి అర్పిస్తోంది వాసవి క్లబ్ సభ్యులు**

జనసముద్రం న్యూస్ మునగాల మార్చి 16
వాసవి క్లబ్ మునగాల ఆధ్వర్యంలో శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఈరోజు స్థానిక మునగాల లో రచ్చబండ దగ్గర మరియు ఎం పి డ్ O కార్యాలయం లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళ్లులు అర్పించడం జరిగింది .ఆమరణ నిరాహారదీక్ష వారి త్యాగం మరువు లేనిది, ఆర్యవైశ్య పెద్దలు అన్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి వెంకట గురుమూర్తి , వాసవి క్లబ్ మండల అధ్యక్షులు కాపర్తి మణికంత కుమార్, ఆర్యవైశ్య పెద్దలు పి వి డి ప్రసాద్ చిల్లంచర్ల ప్రభాకర్ .



కుక్కడపు పిచ్చయ్య , చిల్లంచర్ల శ్రీనివాస్ , కందిబండ మంగేష్ , కందిబండ శ్రీనివాస్ , చక్క కిషోర్ , బ్రాహ్మదేవరఅఖిల్, మద్ది సతీష్ , గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ రాజకీయ కుట్ర - మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

పినపాక, మార్చి 16 ,జనసముద్రం న్యూస్ .
బీఆర్ఎస్ నేత, శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత అరెస్ట్ కక్ష సాధింపు చర్య అని పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ అన్నారు. శనివారం పినపాక మాజీ శాసనసభ్యులు, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ లో బిఆర్ఎస్ నాయకులు నిరసన తెలియజేశారు. బీఆర్ఎస్ ప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు ఈ.బయ్యారం క్రాస్ రోడ్ రహదారి పై కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేయడం ముమ్మాటికీ రాజకీయ కుట్రలో



భాగమేనని ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ ఆరోపించారు. సుప్రీం కోర్టులో కేసు విచారణలో ఉండగా ఒక మహిళ హక్కులను కాలరాసి రాత్రిపూట అరెస్టు చేయడం కేంద్రంలోని బీజేపీ చేసే రాజకీయాలకు పరాకాష్ట అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు భవాని శంకర్ మండిపడ్డారు.దేశంలో ఎక్కడ ఎన్నికలు ఉన్నా ప్రచారానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెళ్లే ముందువారిఆధీనంలోఉన్నఈడీ,సీబీఐఅక్కడప్రత్యక్ష మవుతాయని అన్నారు.
నేడు చీకటి రోజు అని కడిగిన ముత్యంలా ఎమ్మెల్సీ కవిత బయటకు వస్తారని, ప్రజాస్వామ్యం గెలుస్తుందని రైతు సమన్వయ సంఘం అధ్యక్షులు దొడ్డ శ్రీనివాస రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కొండేరు రాము, సుధాకర్ రెడ్డి, పోలిశెట్టి సత్తిబాబు,కిషోర్,కామేష్, తదితరులు పాల్గొన్నారు.

## తంగెళ్ల పెద్ద లక్ష్మయ్య మరణం బాధాకరం : ఎమ్మెల్యే బాలునాయక్



( జన సముద్రం న్యూస్ చింతపల్లి)మార్చి 16:
చింతపల్లి మండలం, హరిజనాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తంగేళ్ళ పెద్ద లక్ష్మయ్య రెండు రోజుల క్రితం చింతపల్లి సమీపంలో నాగార్జున సాగర్ రహదారి పైన జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స నిమిత్తం హైదరాబాద్ హాస్పిటల్ కి తరలించగా నిన్న సాయంత్రం చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు, విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హరిజనపురంలో పెద్ద లక్ష్మయ్య పార్థివదేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట చింతపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఎంపీటీసీ లు కొండల్ యాదవ్, గిరి, జిల్లా నగేష్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి న్యాయం : గోడిశాల రామనాధం

పినపాక, మార్చి 16,జనసముద్రం న్యూస్.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటిరోజు నుంచే తెలంగాణలో అసలైన స్వేచ్ఛాయుతవాతావరణం ప్రజల్లో వెల్లి విరిసిందని, ప్రజలు పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో ప్రజాస్వామిక శకం ఆరంభమైందని కాంగ్రెస్ పినపాక మండల అధ్యక్షులు గోడిశాల రామనాధం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా పినపాక మండలం ఈ.బయ్యారం క్రాస్ రోడ్ లో గల పార్టీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రగతిభవన్ ముందున్న కంచెను తొలగించి మహాత్మా గాంధీ జ్యోతిబా పులే ప్రజాభవన్ వేదికగా ప్రజావాణి కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అధికారం చేపట్టిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించారన్నారు.
ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10



లక్షలకు పెంచారని,మహాలక్ష్మి పథకంలో భాగంగానే రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం అమలవుతోందన్నారు. గృహజ్యోతి పథకం కింద అర్హులైన పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ వినియోగానికి జీరో బిల్లులు జారీ చేయడమే కాక ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టి నియోజకవర్గానికి 3,500ఇందిరమ్మఇళ్లు మంజూరు చేశారన్నారు.ఈ పథకం కింద అర్హులైన నిరుపేదలకు సొంత స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందుతుందని. గూడు లేనివారికి ప్రభుత్వ స్థలంతో పాటు ఆర్థిక సాయం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పినపాక మండలంలో ఇప్పటికే సీసీ రోడ్డులు, బీటీ రోడ్లు, కల్వర్టులు, చెక్ డాముల నిర్మాణానికి శంకుస్థాపన చేయడమే గాక పనులు సైతం పూర్తవుతున్నాయని తెలిపారు. మాటలు చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకాదనిచేతల్లో చూపించడమే సాధ్యమవుతుందని తెలిపారు.నియోజకవర్గాన్ని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు బషీరుద్దీన్,కాంగ్రెస్నాయకులుగంగిరెడ్డివెంకటరెడ్డి, మద్దెల సమ్మయ్య,వారే శంకర్, బండారి సాంబయ్య, గౌంది పూర్ణచంద్రరావు, పడిగా వీర్రాజు, కొండేరు సంపత్, తని రాము, కిరణ్ కుమార్,కృష్ణ, ఉడుముల రవీందర్ రెడ్డి, రాములు, అర్జున్, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉడుముల లక్ష్మిరెడ్డి,కాంగ్రెస్నాయకులుకార్యకర్తలుపాల్గొన్నారు

## మహిళ సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగుల చట్టాలపై అవగాహన మహిళలు అన్ని రంగాల్లో ఉద్యోగాలు సాధించాలి

జనసముద్రం : మార్చి 16 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )
మహిళ సాధికారిత కేంద్రం కార్యక్రమాలలో భాగంగా శనివారం రోజు పెద్దపల్లి జిల్లా సమైక్య సమావేశంలో జెండర్ స్పెషలిస్ట్ స్వప్న పాల్గొని అట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మహిళా ఉద్యోగులు ఏరుకుంటున్నా లైంగిక వేధింపుల సంబంధించిన పోష్ చట్టం 2013 పై మహిళా ఉద్యోగులకు మహిళలకు అవగాహన కల్పించారు. భేటీ బచావో భేటీ పడావో యొక్క ముఖ్య ఉద్దేశం,లింగ వివక్షత, బృణ హత్యలు, బాల్య వివాహాలు, హెల్ప్ లైన్ నంబర్స్ 181, 100, 1098, 14567, 155209 పోషక ఆహార విలువలు, పి సి , పిఎన్ డి టి, బాల్య వివాహాల చట్టం 2006, పోక్సో చట్టం 2012 , ఆడపిల్లలు సమయ స్ఫూర్తితో స్వయం సంరక్షణ , విద్య , నేర్చుకోవాలని , పలు రకాల స్కాలర్షిప్స్ పై , గవర్నమెట్ పథకాలు సుకన్య సమృద్ధి యోజన , లేబర్ కార్డు పథకాలు ప్రయోజనాలు సేవలు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిపిఎం రవి , ప్రెసిడెంట్ సరస్వతి , కోశాధికారి కళ్యాణి , నరేష్ , రాజేష్ , ఈసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చే వ్యాక్సిన్ స్టోర్ రూమును పరిశీలించు జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కళావతి భాయ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ మార్చి 16



పరిశీలించుతూనివారం జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కళావతి భాయ్ జిల్లాలోని వ్యాక్సిన్ స్టోరేజ్ రూముని అదేవిధంగా మందుల గిడ్డంగిని, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఉన్న డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ని, పాలియేటివ్ తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ను సందర్శించారు.
ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చే వ్యాక్సిన్ స్టోర్ రూమును పరిశీలించుతూ, బెన్ఫిషర్స్ కి ఇచ్చేటప్పటికీ వ్యాక్సిన్ కోల్డ్ చైన్ సిస్టం మెయింటెన్ అయ్యేవిధంగా చూడాలని కోరడం జరిగింది.
అదేవిధంగా డి ఈ ఐ స వచ్చే పేషెంట్స్ ని జాగ్రత్తగా చూడాలని, వారికి తగిన విధంగా వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచే వచ్చే శాంపుల్స్ ని, టీ హబ్ లో త్వరగా పరీక్షించి , రిజల్ట్స్ త్వరగా పంపించాలని కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ అంబరీష్, ఇంచార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, ఎన్ హెచ్ ఎం డిపిఓ రుక్మొద్దీన్, ఫార్మసిస్ట్ రామారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## సి యం రేవంత్ రెడ్డి కిపాలాభిషేకం
### మేరు కార్పొరేషన్ ఏర్పాటుకు హర్షం వ్యక్తం చేసిన దేవరకొండ మేరు సంఘం



జనసముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి16: ఎన్నో సంవత్సరాల పోరాటం తర్వాత మేరు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ దేవరకొండ పట్టణంలో నీ అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీ సీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,దేవరకొండ శాసన సభ్యులు నేనవత్ బాలు నాయక్,చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల మేరు సంఘం అధ్యక్షులు మునగాల గణేష్,కార్యదర్శి దోమకొండహరిప్రసాద్,కోశాధికారి అరవింద్,తాడూరి శ్రీను,పానుగంటి సురేష్, తాళ్ల సురేష్,పానగంటి శ్రీకాంత్,దోమకొండచంద్రమౌళి,దోమకొండ పాండు, మునగాల సుభాష్,దోమకొండ శివ,తదితర మేరు సంఘంబంధువులందరూపాల్గొనిహర్షం వ్యక్తం చేశారు

## లెఫ్టినెంట్ కల్నల్ వినయ్ భాను రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జెడ్పీ చైర్మెన్ సందీప్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి. 16,
జనసముద్రం న్యూస్ బొమ్మలరామారం టౌన్ లో కీ.శే లెఫ్టినెంట్ కల్నల్ శ్రీ ఉప్పల వినయ్ భాను రెడ్డి గారి కాంస్య విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,స్థానిక ఎంపిపి చీమ్ముల సుధీర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనంపై తిరుగుతూ కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ :ఎమ్మెల్యే కోరం కనకయ్య



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 16
మహా కృప జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామం ద్విచక్ర వాహనంపై తిరుగుతూ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య గంధంపల్లి, కొత్తపేట గ్రామంలో లబ్ధిదారులైన ముగ్గురికి కళ్యాణ లక్ష్మి చెక్కులను స్వయంగా వారి ఇంటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, తిరుమల ప్రభాకర్ రెడ్డి వేల్పుల శ్రీనివాస్, రామ్మూర్తి బొమ్మ కంటి రాంబాబు ,సురేష్ ,పుల్లయ్య ,కృష్ణ శ్రీను గుర్రం, అన్నపూర్ణ, సాయి కృష్ణ ఆవిరినేని వెంకటేశ్వరరావు, పుల్లూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు తొలగిస్తున్న పంచాయతీ అధికారులు

**- ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ ఫ్లెక్సీలను స్వచ్ఛందంగా తొలగించండి.**
**- - పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు.**

పినపాక, మార్చి 16,జనసముద్రం న్యూస్.
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పినపాక నియోజకవర్గం పినపాక మండలంలో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు ఎంపీవో వెంకటేశ్వరరావు స్వయంగా తొలగిస్తున్నారు. శనివారంఆయన మాట్లాడుతూ
పినపాక మండలంలోని 23 గ్రామ పంచాయతీల పరిధిలో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ నియమ నిబంధనలు పాటించాలన్నారు . లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జక్కుల అశోక్, కృష్ణమూర్తి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ రహదారిపై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలి:సిపిఎం



యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి. 16,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం పెంచికలపాడు చౌరస్తా వద్ద ఐటిఐ కాలేజ్ ఎదురుగా జాతీయ రహదారిపై అండర్ పాస్ బ్రిడ్జి ను ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ డిమాండ్ చేశారు.సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మించాలని చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎల్లయ్య సిపిఎం మండల మాజీ కమిటీ సభ్యులు వడ్డబోయిన వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి
### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్, ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ మార్చి 16
లోక్ సభ ఎన్నికల ఎన్నికల షెడ్యూల్ వచ్చిన సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో తీసుకోవాల్సిన ఎన్నికల విధులు చర్యలపై చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వికాస్ రాజ్, డిజిపి రవిగుప్త,లు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, తీసుకోవాల్సిన చర్యలు, విధులపై దిశా నిర్దేశం చేశారు. జిల్లా నుండి జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ , ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్, ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్ లతో కలిసి పాల్గొన్నారు,
అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనల మేరకు జిల్లాలో ఎన్నికల ప్రవర్తనాలు నియమావళి ప్రకారము నిబంధనలు మేరకు అన్ని విధులు నిర్వహించాలని, ఎలాంటి జాప్యం లేకుండా సూచించిన సూచనల ద్వారా, విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,
మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పబ్లిక్ మీటింగ్ అనుమతులు, ఎక్స్పెండిచర్ కమిటీ, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, సీజింగ్ కమిటీ, చెక్పోస్టుల ఏర్పాటు నిర్వహణ, సోషల్ మీడియాలలో వచ్చే తప్పుడు వార్తల నియంత్రణ, ప్రభుత్వ కార్యాలయాలలో ఎన్నికల నిబంధనల ప్రకారం ఎలాంటి ప్రచార సామాగ్రి లేకుండా చూసుకోవాలని, పోలింగ్ కేంద్రాల పరిశీలన సిబ్బంది కేటాయింపు లు తదితర ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి ఒక్క పనిని పకడ్బందీగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు, ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, ఆర్డీవోలు, అలివేలు , నరసింహారావు, ఎలక్షన్ సూపర్డెంట్ పవన్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.






## దేవరపల్లిలో కాపు కమ్యూనిటీ భవన్ కు భూమి పూజ చేసిన రాష్ట్రమంత్రి గోపాలపురం ఇంచార్జ్ తానేటి వనిత

(జనసముద్రం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా
గోపాలపురంనియోజకవర్గం ప్రతినిధి) మార్చి 16:
గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం. దేవరపల్లిలో కాపు సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి, గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ తానేటి వనిత.ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. దీనిలో భాగంగా దేవరపల్లిలో పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న స్థలంలో. కాపు సంఘ కమిటీ భవనానికి భూమి పూజ మరియు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరపల్లి ఎంపీపీ కెవికె దుర్గారావు, కాపు సంఘం ఆధ్వర్యంలో మంత్రి తానేటి వనితను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా గోపాలపురం నియోజవర్గం ఇంచార్జితానేటి వనితమాట్లాడుతూ. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం కాపులకు మంచి గుర్తింపు ఇచ్చిందన్నారు. మేనిఫెస్టోలో హామీ ఇవ్వకపోయినా కాపుల కోసం ప్రత్యేకించి కాపు నేస్తం వంటి ఎన్నో నూతన పథకాలు ప్రవేశపెట్టిన ఘనత జగనన్నప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాపుల సంక్షేమానికి ఈ ఐదేళ్లలో 33 వేల 623 కోట్ల రూపాయలకు పైగా నిధులను ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. రానున్న రోజుల్లో కాపులకి మరిన్ని పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం కాపులకు రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందన్నారు. కాపు సామాజిక వర్గానికి ఏ ప్రభుత్వంలో నిజమైన మేలు జరిగిందా ఆలోచన చేయాలని రాష్ట్రమంత్రి మరియు గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్ తానేటి వనిత కోరారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఆర్కె హెల్పింగ్ హాండ్స్ వారి సహకారంతో శ్రీ అభయ ఆంజనేయ స్వామి సన్నిధిలో అన్నదానం





ఓబులవారిపల్లి, జన సముద్రం న్యూస్ మార్చి 16: అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లిమండలంఎల్లాయపల్లెగ్రామపంచాయతీ సచివాలయ ముందర మూడు రోడ్ల కూడలి నందు వెలసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం సహకారంతో ఓబులు వారి పల్లి మండలం అప్పారావు సర్కిల్లో కాశీనగరం నందు వెలసియున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమ బృందం అద్భుత అన్నదానం జరిపించారు.
అన్నదానకార్యక్రమం ప్రారంభించుటకు ఓబులవారిపల్లి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు పోలి .పాపిరెడ్డి, రైల్వే కోడూరు నియోజకవర్గ బీసీ సంఘం నాయకులు ఎల్లాయపల్లి గ్రామపంచాయతీ అప్ప గుంటపల్లి వాస్తవ్యులు కుంచం .శ్రీనివాసులు , అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు మరియు భారీ సంఖ్యలో ప్రజలు శ్రీ అభయాంజనేయ స్వామిని దర్శించి తీర్థ ప్రసాదములను స్వీకరించారు ప్రభుత్వ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పాణ్యం చంద్రమ్మ, కుటుంబ సమేతంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు అన్నదాన కార్యక్రమం జరిపించు విషయం ఏమనగా జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం వారి విలువైన డాక్యుమెంట్ విలువైన కార్డ్స్ మరియు ఇతరత్రా పత్రాలు మిస్ అయిన సందర్భంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించి వారికి ప్రత్యేక ప్రదక్షిణలు చేసి మీ ఆశీర్వాదాలతో మా విలువైన పత్రాలను మాకు చెందినట్లు ఆశీర్వదించమని వేడుకొనగా 48 గంటలలో జీవనజ్యోతి ఆనంద నిలయం బృందమునకు సంబంధించిన విలువైన పత్రాలు విలువైన కార్డులు శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆశీర్వాదాలతో జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం వారికి చెందడం ద్వారా ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి ఆర్థిక సహాయముతో 16 -03-2024 తేదీన శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి 03 గంటల వరకు అద్భుత అన్నదాన కార్యక్రమం జరిపించడం జరిగిందని జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య మహిళా మేనేజర్ సిద్ధమ్మ ప్రత్యేకమైన పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.
ఇలాగే గొప్ప మనసున్న దాతలు అన్నదాన కార్యక్రమాలు జరిపించదలచిన వారు శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో గాని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో గాని అన్నదానం జరిపించదలచిన వారు క్రింది ఫోన్ నెంబర్లు సంప్రదించి వారం రోజులు ముందుగా నమోదు చేసుకున్నవలెనని వర్కింగ్ మేనేజర్ దట్టమ్ రఘురామయ్య తెలిపారు.
9703105755,7386101853,8688069374,8501005384

## అమరజీవికి ఘన నివాళులు





**జనసముద్రంన్యూస్,మార్చి16,**
**పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.**
అమరజీవి పొట్టి శ్రీరాములు 126వ జయంతి వేడుకలు వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా స్థానిక కోదండ రామాలయంవద్దనున్నపొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించాము.
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు రవిచంద్రన్ పిలుపుమేరకు వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ మేడం నాగేశ్వరావు షాపుఎదుటచలివేంద్రాన్నిప్రారంభించాo. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు, కార్యదర్శి పందిరి నరసింహారావు, కోశాధికారి చుండూరు సత్యనారాయణ, ఆర్ సి మేడంనాగేశ్వరావు, జిల్లా ఆఫీసర్స్ పోలిశెట్టిపిచ్చయ్య,చందొలునాగేశ్వరావు , తిరువీధుల వెంకట నాగేశ్వరావు, బొచ్చురాజ్‌కుమార్,బొచ్చుహనుమంత రావు,మేడావెంకటలక్ష్మి,పరిటాలదనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ని కలిసి ఓటర్ల జాబితా పై వినతిపత్రం అందజేసిన పట్టణ టీడీపీ అధ్యక్షుడు, కార్యకర్తలు



జనసముద్రంన్యూస్, మార్చి 16, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. నియోజకవర్గ టిడిపి, జనసేన ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోనిమున్సిపల్ ఆఫీస్ లో మున్సిపల్ కమిషనర్ ని కలిసి ఓటర్ల జాబితా లోని డబుల్ ఎంట్రీలు, డెత్లు గురించి చర్చించి వినతిపత్రం అందజేయడం చేయడం జరిగింది. కమీషనర్ ని కలిసి వినతిపత్రం అందజేసిన వారిలోమాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుకొమెర దుర్గారావు,మంజుల వెంకటేశ్వర్లు,భవాని శంకర్ ,మాచర్ల బాబు,కంభంపాటి బాబు,గిల్లిపోకుమరదాస్, బత్తుల లక్ష్మీనారాయణ జ్యోతి అంజి,చల్లాహరిబాబు ఉన్నారు.